వాస్తవాలు పలుకు DD9 వార్త

TE TL/26/A2635

తెలుగు దినపత్రిక




## కళ్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్ నిధులు విడుదల చేయాలి

- మొయినాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుల ధర్నా

3







హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:96 | 18-08-2026 మంగళవారం | పేజీలు: 08 | వెల 3/-





# ఇంత నిర్లక్ష్యమా

## పట్టపగలు అక్రమ నిర్మాణాలు జరుపుతున్న పట్టించుకోరా

- బండ్లగూడ జాగీర్లో భరితేగిస్తున్న అవినీతి ముఠా
- అక్రమ కట్టడాల మాటున వసూళ్ల దందా
- కాసులిస్తే కళ్లకు గంతలు కట్టేసుకుంటారు
- అనుమతులు లేకుండా బాబాయ్ హోటల్ పక్కన షెడ్డు
- ప్రారంభానికి సిద్ధమవుతున్న ఎన్ఆర్ఐ'స్ కాలనీ లో మరో భారీ షెడ్డు
- నిబంధనలు తుంగలో తొక్కి బహుళ అంతస్తులు
- సెట్ బ్యాక్స్,ఫైర్ అనుమతుల గాలికొదిలేశారు

2

బండ్లగూడ జాగీరు అక్రమార్కులకు అడ్డాగా మారింది,అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు వరం అయ్యింది ఇంకేముంది దొరికిందే తడువుగా అక్రమ నిర్మాణాలు జరుపుతు కోట్లకు పడగలెత్తుతున్నారు అక్రమార్కులు.కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమార్కులతో జతకట్టి టౌన్ ప్లానింగ్ శాఖనే భ్రష్టు పట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కంచె చేనును మెషిన చందాగా అధికారులే ప్రభుత్వదాయానికి భారీగా గండి కొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి అధికారులు కాసులకోసం ఆరాటం తప్ప అక్రమ కట్టడాలను పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల కనుసన్నల్లో పట్టపగలు అక్రమ నిర్మాణాలు జరుపుతున్న అధికారులు అటు వైపు కనీసం తొంగి కూడా చూడక పోవడం విశేషం.నైతిక విలువలకు తిలోదకాలిచ్చే అవినీతి పరుల కారణంగా అక్రమార్కులు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారు.డబ్బులిస్తే గమ్మునుండె కొందరు అధికారుల అండదండలతో అడ్డగోలు దందా చేసేవారు పేట్రేగిపోతున్నారు. డిడి9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్ :





రుణమాఫీపై మాట్లాడే నైతికత

## బీఆర్ఎస్‌కు లేదు

- రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- తొలి పంటకాలంలోనే రూ.2 లక్షలలోపు రుణాల మాఫీ
- రూ.20,616.89 కోట్లతో ఏకకాలంలో పంట రుణమాఫీ
- 25,35,964 మంది రైతులకు రుణమాఫీతో లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో వాయిదాల రుణమాఫీతో రైతులపై వడ్డీ భారం
- రూ.2,630 కోట్ల వడ్డీ భారం మోపిన గత ప్రభుత్వ విధానాలు

2



## పాత వాహనాలకు ఈ10 పెట్రోల్ ఇవ్వాలి

- ఇథనాల్ కలిపిన పెట్రోల్‌పై దేశవ్యాప్తంగా చర్చ
- పాత వాహనాల కోసం ఈ10 అందుబాటులోకి తేవాలి
- సీఈఏ అనంత నాగేశ్వరన్ కీలక సూచనలు
- బీఎస్-4కు ముందు వాహనాలు 7.5–8 కోట్ల వరకు
- అధిక ఇథనాల్‌తో ఇంజన్‌పై ప్రభావం ఉండొచ్చు
- పాత రబ్బరు భాగాలపై ప్రతికూల ప్రభావం

2



వంట గ్యాస్ వినియోగదారులకు

## శుభవార్త..

- ఎల్పీజీ ఈకేవైసీ గడువు పొడిగింపు
- ఆగస్టు 23 వరకు అవకాశం
- వినియోగదారులకు ఊరట కలిగించే నిర్ణయం
- సర్వర్ సమస్యలతో ఈకేవైసీకి బ్రేక్
- యాప్‌లు పనిచేయక వినియోగదారుల అవస్థలు
- గంటల తరబడి కేంద్రాల వద్ద నిరీక్షణ
- ఫేషియల్, వేలిముద్రల ధృవీకరణలో ఇబ్బందులు
- డిజిటల్ సిస్టమ్స్ నిలిచిపోవడంతో సేవలకు ఆటంకం
- గడువు పెరిగినా తప్పని సాంకేతిక సమస్యలు

హైదరాబాద్ :

ఎల్పీజీ కనెక్షన్ వినియోగదారులకు ప్రభుత్వం ఊరటనిచ్చే వార్త అందించింది. ఈకేవైసీ (eKYC) ప్రక్రియను పూర్తి చేయడానికి నిర్దేశించిన గడువును ఆగస్టు 16 నుంచి ఆగస్టు 23 వరకు పొడిగించారు. సర్వర్ సమస్యల వల్ల లేదా సమయం లేక ఇప్పటివరకు ధృవీకరణ పూర్తి చేసుకోని వారికి ఇది నిజంగా శుభవార్త. అయితే ఈ గడువు పెంపు కొంత వెసులుబాటును ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయి సాంకేతిక అవస్థల వల్ల పౌరుల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలిగిపోలేదు. గడువు పొడిగించినప్పటికీ సర్వర్ సమస్యలు వినియోగదారులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఒక్కసారిగా డిజిటల్




## సైలెన్సర్ మార్చితే కేసు తప్పదా?

- మోత మోగితే మోటార్ బైక్ సీజ్?
- భారీ శబ్దం చేస్తే ఎంత జరిమానా?
- మాడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసుల కొరడా
- బండి సీజ్ చేసే నిబంధనలు ఏంటి?
- యువతకు పోలీసుల కీలక హెచ్చరిక
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఇక కఠిన చర్యలు

హైదరాబాద్,

ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాయల్ ఎన్ఫీల్డ్ వాహనం నంబర్ TS 07 HG 8712ను మ్యాంగో ట్రీ హోటల్ ఎదురుగా పార్క్ చేసి ఉండగా.. ట్రాఫిక్ కానిస్టేబుల్ దానిని నెట్టుకుంటూ తీసుకెళ్లారని వాహనదారుడు ఆరోపిస్తున్నాడు. హోటల్ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి వాహనాన్ని ఎందుకు తీసుకెళ్తున్నారని ప్రశ్నించగా.. తాళాలు ఇవ్వాలని, లేదంటే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని బెదిరించినట్లు

## సర్కార్ నడుపుతున్నవా.. లేక సర్కస్ నడుపుతున్నవా



హైదరాబాద్, :

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విమర్శలు గుప్పించారు. మీ తప్పులకు ప్రభుత్వ అధికారులు బలి కావాలా? తప్పు మీరు చేస్తే శిక్ష వారు అనుభవించాలా? సర్కార్ నడుపుతున్నవా.. లేక సర్కస్ నడుపుతున్నవా రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయాలనే కుట్ర బయటపడటంతో ఆ తప్పును అధికారులపైకి మిగతా 3లో..

- మీ తప్పలకు అధికారులు బలి కావాలా? : హరీశ్ రావు
- సర్కార్ నడుపుతున్నవా.. సర్కస్ నడుపుతున్నవా రేవంత్ రెడ్డి?
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై కుట్ర ఏంటి?
- తప్పను అధికారులపైకి నెట్టే ప్రయత్నం: హరీశ్ రావు
- 22ఏ భూముల వ్యవహారంలో భూదందా ఆరోపణలు
- 'సారీ' చెప్పి తప్పించుకుంటే సరిపోదు: హరీశ్ రావు
- పొన్నం, పొంగులేటి వీడియోలను ఎక్స్‌లో షేర్ చేసిన మాజీ మంత్రి
- ప్రజా జీవితాలతో ముడిపడిన అంశాల్లో నిర్లక్ష్యంపై మండిపాటు
- మంత్రుల తీరుపై సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేసిన హరీశ్ రావు
- ప్రభుత్వ తప్పలకు అధికారులను బాధ్యులను చేయొద్దని డిమాండ్

ఇరాన్ అణుబాంబుపై

## ఫేక్ పోస్టు..

- ఇజ్రాయెల్, అమెరికాలో కలకలం!
- ఎక్స్‌లో వైరల్ అయిన ఓ పోస్టుతో మొదలైన గందరగోళం
- ఇరాన్ అణ్వాయుధాలపై ఐఆర్‌జీసీ కమాండర్ వ్యాఖ్యలంటూ ప్రచారం
- కమాండర్ ఫొటోతో ఏఐ రూపొందించిన అణు పేలుడు చిత్రం
- ఇజ్రాయెల్ మీడియా కథనాలతో మరింత ఉధృతమైన ప్రచారం



2

# రుణమాఫీపై మాట్లాడే నైతికత బీఆర్ఎస్‌కు లేదు

- రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- తొలి పంటకాలంలోనే రూ.2 లక్షలలోపు రుణాల మాఫీ
- రూ.20,616.89 కోట్లతో ఏకకాలంలో పంట రుణమాఫీ
- 25,35,964 మంది రైతులకు రుణమాఫీతో లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో వాయిదాల రుణమాఫీతో రైతులపై వడ్డీ భారం

**హైదరాబాద్ ):**

రుణమాఫీపై మాట్లాడే నైతికత బీఆర్ఎస్ పార్టీకి లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పెద్ద రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచేలా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలుస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవహరిస్తున్నదని స్పష్టం చేశారు. గత పాలకుల అనాలోచిత నిర్ణయాలయాతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, అధికారంలోకి వచ్చిన మొదటి పంటకాలంలోనే రూ.2 లక్షలలోపు ఉన్న పంట రుణాలను మాఫీ చేశామన్నారు. ఈ నిర్ణయం దేశంలోనే ఒక మైలురాయిగా నిలిచిందని, ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారిందని పేర్కొన్నారు.బీఆర్ఎస్‌నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమైనవని, పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే అని మండిపడ్డారు. వారు అధికారంలో ఉన్న పదేళ్లకాలంలో రుణమాఫీ చేసిన విధానం రైతులకు ఇంకా గుర్తుందని.. రైతులు వారిని పాతళంలోకి తొక్కినప్పటికీ సోయి తప్పి మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు రూ.లక్ష రుణమాఫీని సరిగా చేయలేని బిఆర్ఎస్ పెద్దలు, ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపెడుతున్నారని అన్నారు. లక్ష వరకు రుణమాఫీని ఒకేసారి చేయలేక వాయిదాల పద్ధతిలో 4 ఏళ్లు చేసిన విషయం మర్చిపోయారని అన్నారు. దాంతో రైతులకు రుణమాఫీ కాకపోగా.. రూ.2,630 కోట్ల వడ్డీ భారం పడిందన్నారు. వారి లోపభూయిష్ట విధానాలు పరిశీలించిన తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్న, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయంతో, రైతులకు ఎలాగైనా ఒకేసారి పంట రుణమాఫీ చేయాలనే కృతనిశ్చయంతో రూ.20,616.89 కోట్ల పంట రుణమాఫీని ఏకకాలంలో చేశామని, దాంతో 25,35,964 మంది రైతులు లబ్ధిపొందారని మంత్రి తుమ్మల అన్నారు. కొన్ని ఖాతాల్లో లోపాలు ఉన్నప్పటికీ, వాటిని సరిచేయడానికి అధికారులు గ్రామాల వారీగా వెళ్లి ప్రయోజనం అందేలా కృషిచేశారని తెలిపారు. ఇది ఈ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని అన్నారు.

# పాత వాహనాలకు ఈ10 పెట్రోల్ ఇవ్వాలి

- ఇథనాల్ కలిపిన పెట్రోల్‌పై దేశవ్యాప్తంగా చర్చ
- పాత వాహనాల కోసం ఈ10 అందుబాటులోకి తేవాలి
- సీఈఏ అనంత నాగేశ్వరన్ కీలక సూచనలు
- బీఎస్-4కు ముందు వాహనాలు 7.5–8 కోట్ల వరకు
- అధిక ఇథనాల్‌తో ఇంజిన్‌పై ప్రభావం ఉండొచ్చు
- పాత రబ్బరు భాగాలపై ప్రతికూల ప్రభావం
- పాత వాహనాలను ఇథనాల్‌కు అనుగుణంగా మార్చే అవకాశం
- వాహనాల మార్పునకు కొంత సమయం పడుతుంది

**నేషనల్‌బ్యూరో :**

ఇథనాల్ కలిపిన పెట్రోల్ వినియోగంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి. అనంత నాగేశ్వరన్ కీలక సూచనలు చేశారు. పాత వాహనాల కోసం తక్కువ ఇథనాల్ కలిగిన ఈ10 పెట్రోల్‌ను మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా బీఎస్4కు ముందు తయారైన వాహనాల విషయంలో ఈ10 పెట్రోల్ ప్రత్యామ్నాయంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశంలో బీఎస్4కు ముందు తయారైన వాహనాలు సుమారు 7.5 కోట్ల నుంచి 8 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా ఉందని అనంత నాగేశ్వరన్ పేర్కొన్నారు. ఈ వాహనాల్లో అధిక ఇథనాల్ మిశ్రమం ఉన్న పెట్రోల్ వినియోగించడం వల్ల కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు.

**పాత వాహనాలకే సమస్య ఎక్కువ**

ఇథనాల్ మోతాదు ఎక్కువగా ఉన్న పెట్రోల్‌తో పాత వాహనాల ఇంజిన్లు ఎక్కువగా వేడెక్కే అవకాశం ఉందని సీఈఏ పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయా వాహనాల్లో ఉపయోగించిన పాత తరహా రబ్బరు భాగాలు, సీల్స్ వంటి వాటిపై కూడా ఇథనాల్ ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఈ20 పెట్రోల్ కారణంగా ప్రతి పాత వాహనంలోనూ ఇంజిన్ దెబ్బతింటుందని చెప్పడం కాదని, వాహనం తయారైన సంవత్సరం, దాని సాంకేతిక ప్రమాణాలు, ఉపయోగించిన విడిభాగాల వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం గతంలో పేర్కొంది. కేంద్రం సమర్పించిన వివరాల ప్రకారం కొన్ని పాత వాహనాల్లో రబ్బరు భాగాలు, గాస్కెట్లను సాధారణ సర్వీసింగ్‌లో భాగంగా ముందుగానే మార్చాల్సి రావచ్చని తెలిపింది.

**ఈ10 ఎందుకు అవసరం?**

పాత వాహనాలను ఇథనాల్‌కు అనుగుణంగా మార్చడం సాధ్యమేనని అనంత నాగేశ్వరన్ తెలిపారు. అయితే దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్న వాహనాలను మార్చేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు. ఆ మార్పిడి ప్రక్రియ పూర్తయ్యే వరకు పాత వాహనాలకు తక్కువ ఇథనాల్ మిశ్రమం కలిగిన ఈ10 పెట్రోల్‌ను అందుబాటులో ఉంచడం వినియోగదారులకు రక్షణ కల్పించే మార్గంగా ఉంటుందని సూచించారు. భారతదేశంలో 2026 ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా ఈ20 పెట్రోల్‌నే సాధారణంగా అందుబాటులో ఉంచుతున్న నేపథ్యంలో పాత వాహనాల యజమానుల ఆందోళనలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఈ10ను ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉంచాలన్న సీఈఏ సూచన ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఈ20తో వాహన సమస్య ఒక్కటే కాదు**

పాత వాహనాల్లో ఈ20 పెట్రోల్ పనిచేస్తుందా? లేదా? అనే అంశానికే చర్చను పరిమితం చేయకూడదని అనంత నాగేశ్వరన్ సూచించారు. ఇథనాల్ బ్లెండింగ్ విధానం వల్ల దేశ ఆహార భద్రతపై ఎలాంటి ప్రభావం పడుతుంది? వ్యవసాయ భూమి, నీటి వనరులపై ఒత్తిడి ఎంత పెరుగుతుంది? అనే అంశాలను కూడా ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాలని పేర్కొన్నారు. ఇథనాల్ ఉత్పత్తికి ఉపయోగించే పంటలకు డిమాండ్ పెరిగితే, అదే సమయంలో ఆహార అవసరాలకు, పశువుల దాణాకు ఉపయోగించే పంటల లభ్యత తగ్గే ప్రమాదం ఉందని ఆయన గుర్తుచేశారు. అందువల్ల ఇథనాల్ ఉత్పత్తి పెంపు విషయంలో దీర్ఘకాలిక ప్రభావాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆహారం.. ఇంధనం.. నీరు**

ఇథనాల్ బ్లెండింగ్ వల్ల దిగుమతి చేసుకునే ముడిచమురు అవసరాన్ని తగ్గించడం, విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయడం వంటి ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. అదే సమయంలో ఆహారం, ఇంధనం, నీటి అవసరాల మధ్య సమతుల్యతను కాపాడాల్సిన అవసరం ఉందని సీఈఏ అభిప్రాయపడ్డారు. ఇథనాల్ విధానం కేవలం వాహనాల ఇంజిన్లకు సంబంధించిన అంశం కాదని, వ్యవసాయం, నీటి వనరులు, ఆహార భద్రతతో ముడిపడి ఉన్న విస్తృత ఆర్థిక అంశమని ఆయన సూచించారు.

**ఇథనాల్ విధానంలో సమతుల్యత అవసరం**

ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వల్ల ముడిచమురు దిగుమతులు తగ్గడం, విదేశీ మారకద్రవ్య ఆదా, కార్బన్ ఉద్గారాల తగ్గింపు వంటి ప్రయోజనాలు ఉన్నాయని కేంద్రం చెబుతోంది. ప్రభుత్వ వివరాల ప్రకారం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం ద్వారా 201415 నుంచి 2025 డిసెంబర్ వరకు రైతులకు రూ.1.43 లక్షల కోట్లకుపైగా చెల్లింపులు జరిగాయి. ఇదే కాలంలో రూ.1.63 లక్షల కోట్లకుపైగా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే ఈ ప్రయోజనాలతో పాటు పాత వాహనాల వినియోగదారుల సమస్యలు, ఆహార భద్రత, వ్యవసాయ భూమి, నీటి లభ్యత వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అనంత నాగేశ్వరన్ సూచించారు. అందువల్ల కొత్త వాహనాలకు ఈ20 కొనసాగిస్తూనే, పాత వాహనాలకు కొంతకాలం ఈ10 పెట్రోల్ అందుబాటులో ఉంచడం వంటి మధ్యంతర పరిష్కారాన్ని పరిశీలించాలని ఆయన సూచనగా నిలిచింది.

# ఇంత నిర్లక్ష్యమా

**డిడి9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్ :**

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ లో అనుమతులకు దూరంగా నిబంధనలకు విరుద్ధంగా లెక్క లేనన్ని బహుళ అంతస్తుల కట్టడాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.అక్రమ కట్టడాలు ఆకశాన్నంటుతున్నాయి ఆసల అనుమతులే లేకుండా బండ్లగూడ జాగీర్ లో బాబాయ్ హోటల్ పక్కన భారీ షెడ్డు అక్రమ నిర్మాణం జరుగుతుంది అలాగే బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్యాలయం కు కూతవేటు దూరంలో కిస్మత్ పూర్ ఎన్ఆర్ఐ' స్ కాలనీ ప్రారంభంలో మరో భారీ షెడ్డులు ప్రారంభానికి సిద్ధమవుతున్నది.సెట్బ్యాక్స్,ఫైర్ అనుమతులు లేకుండా ఏకంగా నాలుగు ఐదేసి ఫ్లోర్ లు కట్టేస్తున్నా......జి ప్లస్ టు అనుమతులు పొంది ఐదేసి నిర్మాణాలు జరుపుతున్నా.....అడిగేవారే లేకపోవడం శోచనీయం.ప్రశాంత్ నగర్ అభ్యుదయ నగర్ కార్నర్ లో జి ప్లస్ మూడు ఫ్లోర్ ల భారీ భవన నిర్మాణం,అలాగే శ్రీ శ్రీనివాసం ఎంక్లేవ్ ఎదురుగ సెట్ బాక్స్ లేకుండా అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే నిర్మాణాలు నిర్మితమవుతున్నాయి అయితే అక్రమాలను నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారుల్లో కొందరు ఒక అవినీతి ముఠాగా ఏర్పడి కొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారని ఆరోపణలు ఉన్నాయి బండ్లగూడ జాగిర్లో అడ్డగోలుగా నిర్మిస్తున్న ఇళ్ల నుంచి ఇంటికో రేట్ చొప్పున నిర్ణయించి వసూళ్ల దందాకు తెరలేపారని మేధావులు ఆరోపిస్తున్నారు .అక్రమ నిర్మాణాల విషయం అధికారులకు తెలిసిన తమ కళ్లముందే బహులంతస్థుల నిర్మాణాలు అనుమతి లేని షెడ్డులు శరవేగంగా ముందుకు సాగుతున్న పట్టించుకాకూడదనే నిర్ణయాన్ని బలంగా తీసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తుంది. బండ్లగూడ జాగీర్ లో అవినీతి బృందం ఓ పక్కా ప్రణాళికతోనే



వసూళ్లకు పాల్పుడుతున్నారు అనడానికి అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి కాసులు ఇస్తే చాలు కళ్లకు గంతలు కట్టుకునిమరి అక్రమార్కులకు సహకరించే పద్దతిని అలవాటు చేసుకున్న అవినీతి ముఠా సభ్యులు లక్షల్లో ముడుపులు స్వీకరిస్తారనే ఆరోపణలు తీవ్రంగానే ఉన్నాయి ఆ సర్కిల్ పరిధి లో సాగె నిర్మాణాలకు పూర్తి స్థాయిలో అనుమతులు ఉండవు నిబంధనలకు విరుద్ధంగానే కట్టడాలు ఉంటాయి ఇవన్నీ ముందుగానే మాట్లాడుకుని టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ముడుపులు ముట్టాజేప్పాకే అడ్డగోలు దందా కు



నిర్మాణ దారులు శ్రీకారం చుడతారని స్థానికులు చెబుతున్నారు డబ్బులు తిన్న కిక్కులో మామూళ్ల మత్తును తలకెక్కించుకున్న అవినీతి పరులు ఇక అక్రమ కట్టడాలవైపు కన్నెత్తి కూడా చూడరు అడ్డదారి వ్యవహారాల పై పిర్యాదులు వచ్చిన ఆరోపణలు వినిపించిన "చెవులున్న మాకు వినపడవు "కళ్ళున్న చూడలేమనేలా"వ్యవహరిస్తూ పోతుంటారు అని బాధితులు తెలిపారు దీంతో అక్రమ నిర్మాణ దారుల ఎవరిని లెక్కచేసే పరిస్థితి లేకుండా పోతుంది. కింది స్థాయిలో ఉన్న కొందరు అవినీతి పరులు బృందాలుగా ఏర్పడి అడ్డగోలు నిర్మాణాలకు వత్తాసుపలుకుత్నారే విషయం పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# ఇరాన్ అణుబాంబుపై ఫేక్ పోస్టు..

- ఎక్స్‌లో వైరల్ అయిన ఓ పోస్టుతో మొదలైన గందరగోళం
- ఇరాన్ అణ్వాయుధాలపై ఐఆర్‌జీసీ కమాండర్ వ్యాఖ్యలంటూ ప్రచారం
- కమాండర్ ఫొటోతో ఏఐ రూపొందించిన అణు పేలుడు చిత్రం
- ఇజ్రాయెల్ మీడియా కథనాలతో మరింత ఉధృతమైన ప్రచారం
- ఇరాన్ తొలిసారి అణుబాంబు తయారీని అంగీకరించిందంటూ వార్తలు
- పోస్టును షేర్ చేసిన ఇజ్రాయెల్, అమెరికా ప్రముఖులు
- నెతన్యాహు, అమెరికా ప్రతినిధి స్పందన
- 'ది టైమ్స్' ఫ్యాక్ట్‌చెక్‌తో అసలు విషయం వెలుగులోకి
- ఫేక్ పోస్టుగా తేలడంతో తొలగించిన అమెరికా అధికారి
- తమపై తప్పుడు ప్రచారం: ఇరాన్ ఆగ్రహం

**నేషనల్‌బ్యూరో, :**

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు ఎప్పుడు సద్దుమణుగుతాయో తెలియని అనిశ్చితి కొనసాగుతున్న వేళ.. అమెరికాఇరాన్ పరస్పర దాడులతో పాటు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న నకిలీ వార్తలు, ఏఐ రూపొందించిన చిత్రాలు కూడా ఉద్రిక్తతలకు ఆజ్యం పోస్తున్నాయి. తాజాగా భారత్‌కు చెందిన ఓ ఎక్స్ ఖాతాలో చేసిన పోస్టు ఇజ్రాయెల్, అమెరికాలో తీవ్ర గందరగోళానికి దారితీసింది. ఇరాన్ అణ్వాయుధాల తయారీకి సంబంధించి ఆ దేశ సైనిక అధికారి చేసిన వ్యాఖ్యలుగా పేర్కొంటూ పెట్టిన పోస్టు.. చివరకు ఫేక్ న్యూస్‌గా తేలింది.

**ఆగస్టు 5న వైరల్ పోస్టు**

ఆగస్టు 5న భారత్‌లోని ఓ ఎక్స్ ఖాతాలో ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించి ఓ పోస్టు వెలువడింది. ఇజ్రాయెల్, అమెరికా అణ్వాయుధాలను కలిగి ఉన్నంతకాలం ఇరాన్ తన అణు ప్రయత్నాలను వదులుకోదని ఐఆర్‌జీసీ కమాండర్ బ్రిగేడియర్ జనరల్ అహ్మద్ వాహిదీ చెప్పినట్లు అందులో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలకు మద్దతుగా వాహిదీ ఫొటోను, అణు పరీక్షల సమయంలో వెలువడే పొగను పోలిన ఏఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పోస్టులో ఉంచారు. దీంతో ఆ పోస్టు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయింది.

**ఇజ్రాయెల్ మీడియాలో ప్రచారం**

ఈ పోస్టును ఆధారంగా చేసుకుని ఇజ్రాయెల్ మీడియా పలు కథనాలను ప్రసారం చేసింది. ఇరాన్ తమ వద్ద అణుబాంబు తయారీ జరుగుతోందని తొలిసారిగా బహిరంగంగా అంగీకరించిందన్న ప్రచారం మొదలైంది. అంతటితో ఆగకుండా ఈ పోస్టు ఇజ్రాయెల్, అమెరికా రాజకీయ వర్గాల్లోనూ చర్చకు వచ్చింది. ఇరాన్ అణు కార్యక్రమంపై ఇప్పటికే తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ ప్రచారం మరింత కలకలం రేపింది.

**నెతన్యాహు స్పందన**

వైరల్ అయిన పోస్టుపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ ఉద్దేశాలకు సంబంధించిన తమ వాదనలకు ఈ ప్రకటన మరింత బలం చేకూరుస్తోందని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. అమెరికా రాజకీయ వర్గాల్లోనూ ఈ పోస్టు చర్చకు వచ్చింది. ఐరాసలో అమెరికా రాయబారి మైక్ వాల్జ్ ఆ పోస్టును షేర్ చేశారు. ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా, ఇజ్రాయెల్ కొన్నేళ్లుగా చెబుతున్న విషయాన్ని ఇప్పుడు ఇరాన్ అంగీకరించిందన్న భావనను ఆయన వ్యక్తం చేశారు.

అమెరికా సెనేటర్ రిక్ స్కాట్ కూడా ఆ పోస్టును షేర్ చేయడంతో వ్యవహారం మరింత విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. అమెరికాలోని కొన్ని ప్రధాన మీడియా సంస్థలు కూడా దీనిపై కథనాలు ప్రసారం చేశాయి.

'ది టైమ్స్' ఫ్యాక్ట్‌చెక్‌తో అసలు విషయం

అయితే ఈ ప్రచారంపై 'ది టైమ్స్' నిర్వహించిన ఫ్యాక్ట్‌చెక్‌లో అసలు విషయం బయటపడింది. వైరల్ అవుతున్న పోస్టులో పేర్కొన్న విధంగా ఇరాన్ కమాండర్ అహ్మద్ వాహిదీ అలాంటి వ్యాఖ్యలు చేసినట్లు ఆధారాలు లేవని తేలింది. దీంతో ఆ పోస్టు ఫేక్ న్యూస్ అని నిర్ధారణ అయింది.

అంతేకాకుండా పోస్టులో ఉపయోగించిన అణు పేలుడు దృశ్యాన్ని పోలిన చిత్రం ఏఐ ద్వారా రూపొందించినదిగా గుర్తించారు. దీంతో అసలు వ్యాఖ్యలు, వాటికి జోడించిన చిత్రం రెండింటి విశ్వసనీయతపైనా అనుమానాలు వ్యక్తమయ్యాయి.

**పోస్టును తొలగించిన అమెరికా అధికారి**

పోస్టు నకిలీదని తేలిన తర్వాత ఐరాసలో అమెరికా రాయబారి మైక్ వాల్జ్ తన సోషల్ మీడియా పోస్టును తొలగించినట్లు సమాచారం. అంతకుముందు ఆయన ఆ పోస్టును షేర్ చేయడం ఈ వ్యవహారానికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. ఓ సోషల్ మీడియా పోస్టు ఎంత వేగంగా అంతర్జాతీయ రాజకీయ చర్చలోకి వెళ్లగలదో ఈ ఘటన మరోసారి చూపించింది. ముఖ్యంగా యుద్ధ పరిస్థితుల్లో ధ్రువీకరించని సమాచారాన్ని ప్రముఖులు షేర్ చేస్తే దాని ప్రభావం మరింత తీవ్రంగా ఉండొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ఇరాన్ తీవ్ర ఆగ్రహం**

ఈ వ్యవహారంపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి స్పందించారు. తమ దేశానికి వ్యతిరేకంగా సాగుతున్న తప్పుడు ప్రచారానికి ఈ ఘటన నిదర్శనమని ఆరోపించారు. ఇరాన్‌పై సైనిక చర్యను సమర్థించుకునేందుకు ఇజ్రాయెల్ రెండు దశాబ్దాలుగా అణు కార్యక్రమం పేరుతో ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

అయితే ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా, ఇజ్రాయెల్ ఆందోళనలు కొత్తవి కావు. టెహ్రాన్ యురేనియం శుద్ధి కార్యక్రమం పూర్తిగా పౌర ప్రయోజనాల కోసమేనని చెబుతుండగా.. అమెరికా, ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోందని చాలాకాలంగా ఆరోపిస్తున్నాయి.

**యుద్ధ సమయంలో ఫేక్ న్యూస్ ప్రమాదం**

ఇరాన్ అణు కార్యక్రమమే పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ప్రధాన అంశాల్లో ఒకటిగా ఉంది. ఇలాంటి సున్నితమైన సమయంలో ఒక నకిలీ సోషల్ మీడియా పోస్టు ఇజ్రాయెల్, అమెరికా రాజకీయ, మీడియా వర్గాల్లోకి వెళ్లడం తీవ్ర చర్చకు దారితీసింది.

ఈ ఘటనతో యుద్ధ సమయంలో సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని ధ్రువీకరించకుండా ప్రచారం చేయడం ఎంత ప్రమాదకరమో మరోసారి స్పష్టమైంది. ముఖ్యంగా ఏఐతో రూపొందించిన చిత్రాలు, నకిలీ వ్యాఖ్యలు, పాత ఫొటోలను కొత్త సందర్భాలకు జోడించడం ద్వారా తప్పుడు కథనాలను సృష్టించే ప్రమాదం పెరుగుతోంది.

అందుకే ఇరాన్ అణ్వాయుధాలపై వైరల్ అయిన ఈ పోస్టు విషయంలో ఇరాన్ అణుబాంబు తయారు చేస్తున్నట్లు అధికారికంగా అంగీకరించింది" అనే ప్రచారాన్ని నమ్మడానికి ఆధారం లేదని ఫ్యాక్ట్‌చెక్‌లో తేలింది. యుద్ధ వాతావరణంలో ఫేక్ న్యూస్ కూడా ఒక ఆయుధంగా మారే ప్రమాదాన్ని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది.

# సైలెన్సర్ మార్చితే కేసు తప్పదా?

**మొదటిపేజీ తరువాయి**

వాహనదారుడు పేర్కొంటున్నాడు.తాళాలు ఇచ్చిన అనంతరం వాహనాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించి అక్కడే ఉంచినట్లు ఆయన ఆరోపించారు.మరుసటి రోజు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వాహనాన్ని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం ఇవ్వలేదని, సదరు సిబ్బంది తనతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపించాడు. తన వాహనంపై ఏదైనా కేసు నమోదు చేస్తే ఫైన్ చెల్లించి వాహనాన్ని తీసుకెళ్తానని చెప్పినప్పటికీ.. ట్రాఫిక్ పోలీసులు వాహనానికి అధిక శబ్దం వచ్చేలా సైలెన్సర్ ఉపయోగిస్తున్నారని, దానిపై కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని బాధితుడు వాపోయాడు.

**సైలెన్సర్ మార్పు ఉంటే చర్యకు అవకాశం**

వాహనానికి కంపెనీ అమర్చిన సైలెన్సర్ స్థానంలో నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి ఉంటే పోలీసులు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. Motor Vehicles Act లోని Section 52 ప్రకారం వాహనంలో తయారీదారు నిర్దేశించిన వివరాలకు భిన్నంగా మార్పులు చేయడంపై పరిమితులు ఉన్నాయి. అదేవిధంగా Central Motor Vehicle Rules, 1989లోని Rule 120 ప్రకారం ప్రతి మోటార్ వాహనానికి సైలెన్సర్ ఉండాలి. వాహనం నిర్దేశిత శబ్ద ప్రమాణాలకు అనుగుణంగా ఉండాల్సి ఉంటుంది. వాహనం శబ్ద కాలుష్య ప్రమాణాలను ఉల్లంఘిస్తే Motor Vehicles Act Section 190(2) కింద చర్యలు తీసుకునే అవకాశం ఉంది. రోడ్డు భద్రత, శబ్దం, వాయు కాలుష్యానికి సంబంధించిన నిర్దేశిత ప్రమాణాల ఉల్లంఘనలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.

**వాహనాన్ని సీజ్ చేసే అధికారం ఎక్కడ?**

ఇక్కడే అసలు ప్రశ్న తలెత్తుతోంది. Section 207 ప్రకారం రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్ తదితర నిర్దిష్ట ఉల్లంఘనలకు సంబంధించి అధికారికంగా వాహనాన్ని డిటైన్ చేసే అధికారం ఉంటుంది. అయితే కేవలం సైలెన్సర్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణ ఆధారంగా Section 207ను వర్తింపజేయవచ్చా? అన్నది పరిశీలించాల్సిన అంశంగా మారింది. అందువల్ల ఈ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లయితే.. ఏ సెక్షన్ కింద చర్య తీసుకున్నారు? ఎవరి ఆదేశాలతో వాహనాన్ని డిటైన్ చేశారు? చలాన్ జారీ చేశారా? సీజ్ మెమో లేదా ఇతర రికార్డు ఇచ్చారా? వాహనాన్ని స్టేషన్‌లో ఉంచడానికి కారణం ఏమిటి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**వేలాది ట్రాఫిక్ సమస్యల మధ్య బుల్లెట్లపైనే ప్రత్యేక దృష్టి ఎందుకు?**

ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యలు, నిబంధనల ఉల్లంఘనలు వేల సంఖ్యలో ఉన్న నేపథ్యంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి బుల్లెట్ వాహనాల సైలెన్సర్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడంపై వాహనదారుల్లో చర్చ జరుగుతోంది. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా లేదా చట్టపరమైన చర్యలు తప్పక తీసుకోవాల్సిందే. అయితే చర్యకు చట్టపరమైన ఆధారం, విధానం, రికార్డు కూడా అంతే స్పష్టంగా ఉండాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాహనదారుడి ఆరోపణలు నిజమా? సైలెన్సర్ నిబంధనల ఉల్లంఘన కారణంగా వాహనాన్ని ఏ సెక్షన్ కింద డిటైన్ చేశారు? సంబంధిత చలాన్ లేదా కేసు నమోదు చేశారా? అనే విషయాలను ట్రాఫిక్ పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**వాహనం స్టేషన్‌కు తరలిస్తే.. బాధ్యత ఎవరిది?**

నిబంధనల అమలు అందరికీ ఒకేలా ఉండాలి. చర్య ఉంటే అది చట్టబద్ధంగా ఉండాలి. వాహనాన్ని సీజ్ లేదా డిటైన్ చేస్తే కారణం, వర్తించే సెక్షన్, సంబంధిత రికార్డు స్పష్టంగా ఉండాలి. వాహనదారుడి వాదన ప్రకారం.. మూడు రోజులు గడిచినా వాహనాన్ని ఎందుకు స్టేషన్‌కు తరలించారనే దానిపై ట్రాఫిక్ సిబ్బంది నుంచి స్పష్టత రాలేదు. అంతేకాకుండా, ఎటువంటి అధికారిక పత్రాలు లేకుండా వాహనాన్ని పోలీసులు తీసుకెళ్లినట్లయితే.. ఆ వాహనం స్టేషన్‌లో ఉన్న సమయంలో ఏదైనా నష్టం జరిగినా, చోరీకి గురైనా బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

గతంలో పోలీసు సిబ్బందిపై కూడా వివిధ నేరాలకు సంబంధించిన ఆరోపణలు, కేసులు వెలుగులోకి వచ్చిన సందర్భాలు ఉన్నాయని వాహనదారులు గుర్తుచేస్తున్నారు. అయితే వాటిని ఆధారంగా చేసుకుని ప్రస్తుత ఘటనపై ఎలాంటి నిర్ణయానికి రాలేం. కానీ ఒక వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినప్పుడు దానికి సంబంధించిన సీజ్ మెమో, చలాన్, కేసు వివరాలు లేదా ఇతర అధికారిక రికార్డు వాహనదారుడికి అందించడం ద్వారా అనుమానాలకు తావులేకుండా చేయాల్సిన అవసరం ఉంది.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగిస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ఇటీవల ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఇకపై పథకాలు నిలిచిపోతాయంటూ జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. పథకాలను ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, హైకోర్టులో ఉన్న స్టేను ఎత్తివేయించి పథకాలను కొనసాగించేందుకు ప్రభుత్వం న్యాయపరంగా ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల విచారణ జరిపింది. ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపైనా న్యాయస్థానం ప్రశ్నలు లేవనెత్తింది. ఆ తర్వాత ఆగస్టు 13న ఈ రెండు పథకాల అమలుపై స్టే విధించినట్లు నివేదికలు వెలువడ్డాయి. దీంతో పథకాలు ఇక కొనసాగవన్న ప్రచారం మొదలైంది.

**స్టేను సాకుగా చేసుకుని రాజకీయం**

హైకోర్టు పరిణామాలను సాకుగా చేసుకుని భారాస నేతలు రాజకీయాలు చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. కోర్టు ఒక అంశంపై వివరణ కోరినంత మాత్రాన ప్రభుత్వం పథకాలను నిలిపివేసినట్లు కాదని స్పష్టం చేశారు. న్యాయస్థానంలో తమ వాదనలు వినిపించి, స్టేను ఎత్తివేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజలకు ఉపయోగపడుతున్న సంక్షేమ పథకాలను కొనసాగించడమే ప్రభుత్వ ఉద్దేశమని, వాటిపై అనవసరమైన అపోహలు సృష్టించవద్దని మంత్రి పేర్కొన్నారు.

**మూడు నెలల్లోనే చెక్కులు**

కల్యాణలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు ఇప్పటివరకు ఏ విధంగా చెక్కులు అందించారో, ఇకపై కూడా అదే విధానాన్ని కొనసాగిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మూడు నెలల్లోనే కల్యాణలక్ష్మి చెక్కులు అందించే విధానం కొనసాగుతుందని చెప్పారు. గతంలో ఏడాదికి ఒకసారి చెక్కులు ఇచ్చే పరిస్థితి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి అందించే విధానాన్ని అమలు చేస్తోందని గతంలోనూ శ్రీహరి వెల్లడించారు.

పథకాలు ఆగిపోతాయన్న ప్రచారం వద్దు

కోర్టు ఆదేశాల నేపథ్యంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రులు స్పష్టం చేశారు. కోర్టు ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ పథకాలను కొనసాగించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తోందని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు పెళ్లి సమయంలో ఆర్థికంగా అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఈ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో 2014లో ప్రారంభమయ్యాయి. పేద కుటుంబాల్లో వివాహ ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది.

**బీఆర్ఎస్ పథకాలపై రాజకీయం చేయలేదు**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని సంక్షేమ పథకాల విషయంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్షతో వ్యవహరించలేదని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను కొనసాగించడమే తమ ప్రభుత్వ విధానమని చెప్పారు.

అదే విధంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ విషయంలోనూ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కోర్టులో కేసు ఉన్నంత మాత్రాన పథకం పూర్తిగా రద్దయినట్లు ప్రచారం చేయడం సరి కాదని, న్యాయపరమైన ప్రక్రియ పూర్తయ్యే వరకు లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**పేద కుటుంబాలకు అండగా..**

పెళ్లి సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అర్హులైన కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా కొంత ఊరటనిస్తున్నాయి. అందుకే పథకాల కొనసాగింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. మొత్తంగా, కోర్టు పరిణామాలను కారణంగా చూపి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేసే ఆలోచన తమకు లేదని, హైకోర్టులో స్టే ఎత్తివేయించేందుకు ప్రయత్నిస్తూ పథకాలను యథాతథంగా కొనసాగిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# వంట గ్యాస్ వినియోగదారులకు శుభవార్త..

**మొదటిపేజీ తరువాయి**

మౌలిక వసతులపై తీవ్ర ఒత్తిడి పడటంతో యాప్‌లు పనిచేయకపోవడం, సర్వర్లు నిలిచిపోవడం వంటివి జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం ఫేషియల్ లేదా వేలిముద్రల గుర్తింపు ప్రక్రియ కోసం అవసరమైన పత్రాలతో కేంద్రాలకు వెళ్తున్నప్పటికీ, ప్రక్రియ పూర్తవుతుందో లేదో తెలియక పౌరులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల డిజిటల్ సిస్టమ్స్ నిలిచిపోయినప్పుడు కేంద్రాల వద్ద సిబ్బంది ఉన్నా పని ముందుకు సాగడం లేదు.

పంపిణీదారుల అభిప్రాయం ప్రకారం.. కేవలం తేదీలు పొడిగించడం వల్ల సమస్య పరిష్కారం కాదు.. డిజిటల్ సిస్టమ్స్ సామర్థ్యాన్ని పెంచడం అత్యంత ఆవశ్యకం. ఒక్క రోజు సర్వర్ సమస్య వచ్చినా ఆ బకాయి పని తదుపరి రోజులకు బదిలీ అయి క్యూ లైన్లు మరింత పెరుగుతున్నాయి. రోజువారీగా వచ్చే వేలాది విన్నపాలను తట్టుకునేలా సాంకేతిక లోపాలను సవరించి, వ్యవస్థలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూస్తేనే పౌరులకు నిజమైన ఉపశమనం లభిస్తుంది.



# గులాబీ దళంలో మళ్లీ జోష్.. రోహిత్ రెడ్డి గ్రాండ్ రీ ఎంట్రీ!

**తాండూరు,ఆగష్టు 1 :**

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చాలా కాలం తర్వాత తాండూరులో అడుగుపెట్టడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సందడి నెలకొంది. ఆయనకు పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన గులాబీ శ్రేణులతో పట్టణంలోని ప్రధాన ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. రోహిత్ రెడ్డిపై అభిమానాన్ని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రదర్శించారు.

తాండూరుకు చేరుకునే ముందు రోహిత్ రెడ్డి అనంతగిరిలోని పద్మనాభ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆయనకు ఘన స్వాగతం పలికి, భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం రాజీవ్ కాలనీలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం తాండూరు పట్టణంలోని విలియం మూన్ చౌరస్తాకు చేరుకున్న రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు గదను బహూకరించారు. భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులతో చౌరస్తా జనసంద్రమైంది. కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోహిత్ రెడ్డికి భారీ గజమాల వేసి ఘనంగా సన్మానించారు. విలియం మూన్ చౌరస్తా నుంచి రోహిత్ రెడ్డి తన నివాసం వరకు నడుచుకుంటూ వెళ్లగా, ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. దారిపొడవునా జేజేలు పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు చూపిన అభిమానానికి రోహిత్ రెడ్డి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. చాలా రోజుల విరామం తర్వాత ఆయన తాండూరులో పర్యటించడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది.

# అంత సీరియస్ అయితే ఇన్నాళ్లూ ఎందుకు మౌనంగా ఉన్నారు?

**మొదటిపేజీ తరువాయి**

నిలదీసింది. ఆరోపణలు నిజంగా తీవ్రమైనవిగా భావిస్తే దర్యాప్తు సంస్థలు స్వయంగా చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాహుల్ గాంధీపై అక్రమాస్తుల ఆరోపణలకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు కొనసాగిస్తున్న విచారణను ప్రస్తుతానికి నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. హైకోర్టులో ఈ నెల 20న జరగాల్సిన తదుపరి విచారణను వాయిదా వేయాలని సూచించింది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టుకు ఎలాంటి దర్యాప్తు నివేదికను సమర్పించకూడదని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

**సీబీఐ, ఈడీని నిలదీసిన ధర్మాసనం**

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం సోమవారం రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థల తరఫున హాజరైన ఎస్.వీ. రాజును జస్టిస్ బాగ్చి ప్రశ్నించారు. ఇది అంత తీవ్రమైన విషయమైతే మీ దర్యాప్తు సంస్థ ఇన్నాళ్లూ ఎందుకు మౌనంగా ఉంది? కోర్టు నుంచి ఆదేశాలు రావాల్సిందేనా? మీరు సుమోటోగా చర్యలు తీసుకున్నారా? లేదు కదా? అని ప్రశ్నించినట్లు కోర్టు విచారణ వివరాలు వెల్లడిస్తున్నాయి. దర్యాప్తు సంస్థలకు ఏదైనా తీవ్రమైన, గుర్తించదగిన నేరానికి సంబంధించిన సమాచారం ఉంటే, అందుకు ప్రతి సందర్భంలోనూ కోర్టు అనుమతి అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది.

**కోర్టు ఆదేశాలపై సహజ న్యాయ సూత్రం**

కోర్టు స్వయంగా ఒక వ్యక్తిపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేయాలనుకుంటే, సంబంధిత వ్యక్తికి తన వాదన వినిపించే అవకాశం ఇవ్వడం సహజ న్యాయ సూత్రంలో భాగమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. "ఎవరైనా హత్య చేసినట్లు ఆరోపణలు ఉంటే పోలీసులు దర్యాప్తు చేయడానికి కోర్టు అనుమతి అవసరం లేదు. అయితే కోర్టు స్వయంగా ఒక దిశానిర్దేశం చేయాలనుకుంటే ఇరుపక్షాల వాదనలు విని సహజ న్యాయ సూత్రాలను పాటించాలి" అన్న భావనను ధర్మాసనం వ్యక్తం చేసింది. ([Live Law][2])

**సీబీఐ ఏం చేసిందన్న సిబల్**

రాహుల్ గాంధీ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తికి ఈ వ్యవహారంలో పిటిషన్ దాఖలు చేసే అర్హత ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కేసు చట్టపరమైన ప్రక్రియకు విరుద్ధంగా సాగుతున్న "విచ్ హంట్"గా మారిందని సిబల్ ఆరోపించారు. పిటిషనర్ పదేపదే రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేస్తున్నారని, ఆయనకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునే హక్కు ఏంటని ప్రశ్నించారు. సీబీఐ ఇప్పటివరకు ఫిర్యాదును కేవలం పరిశీలించడమే చేసిందని, ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని సిబల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

**'ఇది ప్రీ-ఎఫ్ఐఆర్ దశ'.. పిటిషనర్**

రాహుల్ గాంధీ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ హైకోర్టులో ఫిర్యాదు చేసిన ఎస్.విగ్నేశ్ శిశిర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సుప్రీంకోర్టు ముందు వాదనలు వినిపించారు. ప్రస్తుతం వ్యవహారం ప్రీ ఎఫ్ఐఆర్ దశలోనే ఉందని, ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి వాదనలు వినిపించే హక్కు ఉండదని పేర్కొన్నారు. ([Live Law][2]) దర్యాప్తు సంస్థల తరఫున ఎస్.వీ. రాజు కూడా ఇదే తరహాలో వాదిస్తూ, సీబీఐ ఇప్పటివరకు ఫిర్యాదును పరిశీలిస్తోందని, ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని తెలిపారు. ఫిర్యాదులో గుర్తించదగిన నేరానికి సంబంధించిన అంశాలు బయటపడితే అది తీవ్రమైన విషయంగా మారుతుందని చెప్పారు.

**అలహాబాద్ హైకోర్టు ఏం చేసింది?**

రాహుల్ గాంధీ తన ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారంటూ కర్ణాటకకు చెందిన ఎస్.విగ్నేశ్ శిశిర్ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ, ఈడీ దర్యాప్తు చేయాలని కోరారు.ఈ ఫిర్యాదుపై అలహాబాద్ హైకోర్టు మే నెలలో సీబీఐ, ఈడీ ఆరోపణలను పరిశీలించి ధ్రువీకరించాలని ఆదేశించింది. అనంతరం జూలై 20న సీబీఐ దాఖలు చేసిన నివేదికపై అసంతృప్తి వ్యక్తం చేసిన హైకోర్టు.. దర్యాప్తు పురోగతిని వివరించేలా సీబీఐ ఉన్నతాధికారితో తాజా అఫిడవిట్ దాఖలు చేయించాలని ఆదేశించింది. ఈడీకి సంబంధించి కూడా ఆరోపణలపై విచారణలో ఏదైనా అక్రమానికి సంబంధించిన సమాచారం, పత్రాలు లభిస్తే చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవచ్చని హైకోర్టు పేర్కొంది.

**ఆగస్టు 20 విచారణకు బ్రేక్**

అలహాబాద్ హైకోర్టు ఈ కేసును ఆగస్టు 20న మరోసారి విచారించాల్సి ఉంది. అయితే రాహుల్ గాంధీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. సుప్రీంకోర్టు తదుపరి విచారణ జరిగే వరకు అలహాబాద్ హైకోర్టు ఈ వ్యవహారాన్ని ముందుకు తీసుకెళ్లకూడదని ఆదేశించింది. అలాగే సీబీఐ, ఈడీ లేదా ఇతర దర్యాప్తు సంస్థలు హైకోర్టుకు ఎలాంటి నివేదిక సమర్పించకూడదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై ఎస్.విగ్నేశ్ శిశిర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

**ఆరోపణలు ఇంకా నిరూపితం కాలేదు**

రాహుల్ గాంధీపై వచ్చిన అక్రమాస్తుల ఆరోపణలు ప్రస్తుతం ఆరోపణల దశలోనే ఉన్నాయి**. ఈ వ్యవహారంలో రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదైందని లేదా ఆరోపణలు నిజమని దర్యాప్తు సంస్థలు తేల్చాయని ఇప్పటివరకు వెల్లడికాలేదు. హైకోర్టు ఆదేశించిన ప్రక్రియ కూడా ప్రధానంగా ఆరోపణలను పరిశీలించడం, దర్యాప్తు పురోగతిని తెలుసుకోవడం చుట్టూనే సాగింది. ఇలాంటి పరిస్థితుల్లో, ఆరోపణలు అంత తీవ్రమైనవైతే దర్యాప్తు సంస్థలు ఇప్పటివరకు ఎందుకు స్వయంగా చర్యలు తీసుకోలేదు? అన్న సుప్రీంకోర్టు ప్రశ్నలు ఈ కేసులో కీలకంగా మారాయి. మరోవైపు, హైకోర్టు దర్యాప్తునకు ఆదేశించే ముందు రాహుల్ గాంధీకి అవకాశం ఇచ్చిందా లేదా అనే అంశంపైనా సుప్రీంకోర్టు దృష్టి సారించింది. తదుపరి విచారణలో ఈ అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సర్కార్ నడుపుతున్నవా.. లేక సర్కస్ నడుపుతున్నవా

**మొదటిపేజీ తరువాయి**

నెట్టే ప్రయత్నం మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్నారని, ఇక 22ఏ నిషేధిత భూముల విషయంలో భూదందా వెలుగులోకి రావడంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ''సారీ'' అంటూ తప్పించుకుని, అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు పొన్నం, పొంగులేటి వీడియోలను ఎక్స్ వేదికగా షేర్ చేస్తూ.. ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న అంశాల్లో సరిదిద్దుకోలేని తప్పు చేసి, ''సారీ'' చెప్పి తప్పించుకుంటే సరిపోదని సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేశారు.

**మీరు కాదు.. మీపైనే ప్రజలు సీరియస్**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఇక రావేమోనని పేదలు ఆందోళన చెందుతున్నారని, 22ఏ నిషేధిత భూముల వ్యవహారంతో ఎంతోమంది మానసిక వేదనకు గురయ్యారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులపై మీరు చర్యలు తీసుకోవడం కాదు.. మీ నిర్లక్ష్యం, మీ ప్రభుత్వ వైఫల్యంపై ముందు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులపై మీరు సీరియస్‌గా ఉండటం కాదు.. తెలంగాణ ప్రజలు మీ ప్రభుత్వంపై సీరియస్‌గా ఉన్నారన్నారు. కర్రు కాల్చి వాత పెట్టేందుకు తగిన సమయం కోసం ఎదురు చూస్తున్నారని, మీరు ఎన్ని



సార్లు సారీ చెప్పినా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ఆగకూడదు. రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత జాబితా నుంచి భూహక్కుదారుల భూములను తొలగించి, వారికి పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## పరిశ్రమలు–విద్యార్థులను అనుసంధానించే
# దేశంలోనే తొలి జాబ్ పోర్టల్

**మొదటిపేజీ తరువాయి**

వివేక్ పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన సిబ్బంది లభించడంతోపాటు స్థానిక యువతకు ఉద్యోగాలు దక్కేలా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని చెప్పారు.

దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందని మంత్రి అన్నారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ రంగంపైనే ఆధారపడకుండా వివిధ పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలను కూడా అందిపుచ్చుకోవాలని సూచించారు.

తెలంగాణ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టామ్‌కామ్ ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సింగరేణి ప్రాంతంలోని మందమర్రిలో యువతకు జర్మన్ భాషను బోధిస్తున్నామని, శిక్షణ పొందిన వారిలో కొందరు బీ2 స్థాయికి చేరుకున్నారని తెలిపారు. అర్హత సాధించిన వారికి విదేశాల్లో సుమారు రూ.25 లక్షల



వరకు వార్షిక వేతనాలతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

విదేశాలకు వెళ్లే యువతకు వీసా ఖర్చుల్లో సగం వరకు ప్రభుత్వం భరిస్తోందని మంత్రి వెల్లడించారు. విదేశాల్లో ఉద్యోగాలు పొందడం ద్వారా యువతతోపాటు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న
# బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్

**శంషాబాద్ ఆగస్టు17 :**

శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో వెంకటేశ్వర కాలనీలో సాయి కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభువు ముదిరాజ్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ 119 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్ పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని దంపతులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు నూతన గృహం నిర్మించుకోవాలని ప్రతి ఒక్క వ్యక్తి కలగా ఉంటుందని ఆ కలను సహకారం చేసుకోవడానికి ఎన్నో ఉడుదుడుకులు ఎదుర్కొంటేనే తప్ప నూతన గృహ నిర్మాణం చేపట్టలేమని నూతన గృహ నిర్మాణం చేసుకున్న ప్రభు ముదిరాజ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.







# కళ్యాణ లక్ష్మి.. షాదీ ముబారక్ నిధులు విడుదల చేయాలి

- **మొయినాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుల ధర్నా**

**మొయినాబాద్, ఆగస్టు 17 )**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన పేద కుటుంబాలకు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం మొయినాబాద్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. అర్హత ఉన్నప్పటికీ పలువురు లబ్ధిదారులు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, దా రెడ్డి వెంకట్ రెడ్డి మండల నాయకులు, నర్సోత్తం రెడ్డి, కౌన్సిలర్ లు కర్రోళ్ల శ్రీధర్ ,చదువు రాంచందర్, రవి యాదవ్,డప్పు రాజు, బసవపురం ఆంజనేయులు గౌడ్, గునుగుర్తి దర్శన్, షాబాద్ ప్రవీణ్, పూసల పరమేష్, కుమ్మరి రాము, పెండ్యాల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, బత్తుల రాజేష్ గౌడ్, ఈదులకంటి రవి, చేవెళ్ల సునీల్, కుమ్మరి శ్రీనివాస్, రాకేష్, మరియు తదతర పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళ కి నైనిష ఫౌండేషన్ ఆర్థిక సాయం..



**మణుగూరు.ఆగస్టు 17(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన పిల్లల పుల్లమ్మ,. అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆమెపరిస్థితి చాలా దీనస్థితిలో ఉంది.తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో , దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఆమె దయనీయ పరిస్థితిని తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి, ఆరోగ్య ఖర్చుల నిమిత్తం పిల్లల పుల్లమ్మ కి రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నైనిష ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మట్టపల్లి సాగర్ యాదవ్, జర్నలిస్ట్ పోదిల వీరబాబు, అడ్వకేట్ ఈర్ల రాము, జర్నలిస్ట్ మిట్టపల్లి గోపి, ఎండి గౌస్ పాషా, బానోతు రమేష్ , బి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయొద్దు



- పెండింగ్ లబ్ధిదారులకు వెంటనే చెక్కులు అందించాలి
- బీఆర్ ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్ చార్జి రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం , ఆగస్టు 17 ( డిడి9 వార్త)**

పేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేయకుండా నిరంతరాయంగా కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు భద్రాచలంలో పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టరు కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ ఇన్ చార్జి రావులపల్లి రాంప్రసాద్ , మాజీ ఇన్ చార్జి మానే రామకృష్ణ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని అన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకుని నెలల తరబడి పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే చెక్కులు మంజూరు చేసి అందించాలని డిమాండ్ చేశారు. పేద ఆడబిడ్డలకు అండగా నిలిచే ఈ పథకాలను రద్దు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన బీఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనుల అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు



**భద్రాచలం , ఆగస్టు 17 ( డిడి9 వార్త )**

గిరిజన దర్బార్ లో స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో భూ సమస్యలు, పోడు పట్టాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులపై గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, తక్షణ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాఖల మధ్య సమన్వయంతో అర్జీల పరిష్కారంపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని పీవో ఆదేశించారు.

# మాజీ రేడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి చిల్లర రాజకీయాలు వద్దు చిల్లర వేషాలు మానుకోవాలి

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్నపై అసత్య ఆరోపణలు సరికాదు
- మంత్రి సీతక్క, రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజా సూర్యపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇర్ప సునీల్ దొర

**తాడ్వాయి డిడి9 వార్త**



ములుగు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రి సీతక్క ఆమె తనయుడు కుంజా సూర్య అన్నపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇర్ప సునీల్ తీవ్రంగా ఖండించారు యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తూ యువతా అన్ని రంగాల్లో రాణించాలి అని క్రికెట్టోర్నమెంట్ఏర్పాటుచేశారు యువతకు అండగా నిలుస్తున్న కుంజా సూర్య అన్నపై నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు యువతను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందిస్తూ, ప్రతిభ కలిగిన యువతకు ఆర్థిక సహాయం చేస్తూ సూర్య అన్న ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు బెట్టింగ్ మాఫియాతో సంబంధాలు ఉన్నాయంటూ కుంజా సూర్య అన్నపై, ఇసుక దందా అంటూ మంత్రి సీతక్కపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు ములుగు కలెక్టరేట్ భవన నిర్మాణానికి సంబంధించిన నిధులపై కూడా బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి పనులకు ఎవరు కృషి చేశారో, నిధులు ఎలా మంజూరయ్యాయో ప్రజలకు వాస్తవాలు తెలుసని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ములుగులో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తుంటే, వాటిని చూసి ఓర్వలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు సభా ప్రాంగణంలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డితో సమన్వయంతో ములుగు నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతుండటాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు అభివృద్ధిపై మాట్లాడాల్సిన బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలు, అసత్య ప్రచారాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలకే పరిమితం కావడం వారి రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెడుతోందని విమర్శించారు అభివృద్ధిని అడ్డుకోలేక అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరు.అని ఇర్ప సునీల్ దొర హెచ్చరించారు రాజకీయ లబ్ధి కోసం శవాలపై పేలాలు ఏరుకునే స్థాయికి దిగజారి రాజకీయాలు చేయడం సరికాదని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని సూచించారు ఇకనైనా మంత్రి సీతక్క గ కుంజా సూర్యఅన్నపై వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేయడం, తప్పుడు కథనాలు ప్రచారం చేయడం మానుకోవాలని రేడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డికి, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులకు జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర ఘాటుగా హెచ్చరించారు రాజకీయాలు చేయండి కానీ నైతిక విలువలతో చేయండి. ప్రజల కోసం పోరాడండి.. కానీ అసత్య ప్రచారాలతో కాదు. అని వారు స్పష్ట చేశారు

# అసత్యపు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**తాడ్వాయి డిడి9 వార్త**

మేడారం , ములుగు జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం కావడం వలన జీర్ణించుకోలేక అబద్ధపు ప్రచారాలు చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్కపై అసత్య ఆరోపణలు చేస్తున్న వై. సతీష్ రెడ్డి. ఖబడ్దార్ రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ములుగు జిల్లా ను అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక చిల్లర మాటలు మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువతకు ఆదర్శంగా నిలుస్తన్న యువనేత కుంజ సూర్య అన్నపై అసత్య ప్రచారాలు చేయడం సర్రైంది కాదు యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని వారు అన్ని రంగాలలో రాణించాలని క్రీడలలో ప్రోత్సాహం ఇస్తూ వారికి అండగా ఉన్నది సూర్య బెట్టింగ్ దందాలు చేయవలసిన దౌర్భాగ్యం సూర్యకి లేదు యువనేత సూర్య ప్రజలతో , యువతతో మమేకమై తిరుగుతుంటే ఓర్చుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సూర్య ఏగ్రామానికి వెళ్ళిన ప్రజలు , యువత ఘన స్వాగతం పలికే సందర్భాన్ని చూసి ఓర్చుకోలేక చిల్లరగా మాట్లాడుతున్న సతీష్ రెడ్డి ఖబడ్దార్ బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు తాడ్వాయి



మండలాన్ని దత్తత తీసుకున్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తట్టెడు మట్టి కూడా పోయలేదు మీరు మీపార్టీ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హతకూడా మీకు లేదు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆలయం చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి మంత్రీ సీతక్క ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేశారు నమస్తే తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ కరపత్రం వాస్తవాలు తెలుసు కోకుండా తప్పుడు సమాచారం ప్రజలకు చేరవేయడం లో ముందున్న పత్రిక నమస్తే తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అధికారం లేకపోయే సరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని స్పష్టం చేశారు

# ములుగు జిల్లా ఉద్యమ త్యాగాలను గుర్తించండి

- ములుగు ఉద్యమకారులు మండలాల ఏర్పాటుపై ప్రభుత్వానికి విజ్ఞప్తి

**ములుగు, ఆగస్టు 17, డి డి 9 వార్త :**

ములుగు జిల్లా ఆవిర్భావం వెనుక ఎన్నో త్యాగాలు, కేసులు, లాఠీదెబ్బలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం గుర్తించాలని జిల్లా ఉద్యమకారులు కోరుతున్నారు. 2016 విజయదశమి రోజున అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించిన కొత్త జిల్లాల జాబితాలో ములుగు పేరు లేకపోవడంతో ఉద్యమం ప్రారంభమైంది. ఆనాడు అందరు నాయకులు వెనక్కి తగ్గినా "మలిదశ ఉద్యమం" పేరిట కొందరు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని ఉద్యమకారులు గుర్తు చేశారు. ఈ ఉద్యమంలో ఏబీఎన్ వెంకట కృష్ణ, రేవంత్ రెడ్డి, కోదండరాం, రామచంద్రరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, విమలక్క, తదితర నాయకుల మద్దతు ఉందని తెలిపారు. విలేకరుల పాదయాత్ర, 9 మండలాల కమిటీల కృషి, హైదరాబాద్ ఇందిరా పార్కులో డిసెంబర్ 15, 2016 న జరిగిన ధర్నా వల్లనే ప్రభుత్వం మెడలు వంచి చివరికి ములుగును జిల్లాగా ప్రకటించిందని అన్నారు. "శంఖారావం" పేరిట 7 పాటలతో ప్రజల్లో చైతన్యం నింపామని, సొంత డబ్బులు వేసుకొని ఉద్యమం నడిపామని చెప్పారు. ఆనాటి మంత్రి చందూలాల్ కొంతమంది రిపోర్టర్లను బెదిరించినా ఉద్యమం ఆపలేదని గుర్తు చేశారు. ఉద్యమకారుల ఆవేదన అయితే ఇన్ని త్యాగాలు చేసిన అసలు ఉద్యమకారులను ఇప్పుడు మరిచారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "స్వాతంత్ర్య దినోత్సవం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, ఫిబ్రవరి 17 జిల్లా ఆవిర్భావ దినోత్సవాల్లో మమ్మల్ని గుర్తుకు తెచ్చుకోవడం లేదు. జిల్లా కోసం లాఠీ దెబ్బలు తిన్న వాళ్లం మేము. ఒక్కరో ఇద్దరో చేస్తే వచ్చిన ఉద్యమమా ఇది? జేఏసీ ప్రకటించింది ఎవరు?" అని మంత్రి సీతక్క ను ప్రశ్నించారు. జిల్లా ఉద్యమకారుల పేరు మీద ఒక పైలాన్ ఏర్పాటు చేసి గుర్తింపు ఇవ్వాలని కోరారు.

**ప్రభుత్వానికి కొత్త డిమాండ్లు**

ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టాలని కూడా విజ్ఞప్తి చేశారు.

1. ఇప్పటికే మల్లంపల్లి ని మండలం చేసినట్లే, రాజుపేట ను కూడా కొత్త మండలంగా ప్రకటించాలి
2. నూగురువెంకటాపూర్ లో మూతపడి ఉన్న సబ్ జైల్ ను పున:ప్రారంభించాలి
3. ములుగు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల నిర్మాణం చేపట్టాలి
4. జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి అధిక నిధులు మంజూరు చేయాలి

"ప్రతిపక్షంలో ఉండి చేయలేకపోయిన అభివృద్ధిని అంతా మీ హయాంలో చేయాలని మా ఆకాంక్ష" అని ఉద్యమకారులు అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా జేఏసీ కన్వీనర్ గంద్ర కోట కుమార్, జేఏసీ నాయకులు మసర గాని వినయ్ కుమార్ , ఎండి అహ్మద్ పాష, బండారి హరినాథం, సిరికొండ బలరాం, పోరిక గోవింద నాయక్, ఆల్లె శోభన్, పాడియ చంటి, శానబోయిన అశోక్, శీలవంతుల రవీంద్ర చారి, యనగందుల శంకర్, గంగిశెట్టి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసే కుట్రలు ఆపాలి

**డిడి 9 వార్త, ములుగు :**

బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ జిల్లానాయకులు మాచర్ల ప్రభాకర్ మరియు హరినాథ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల ఆర్థిక భరోసా కు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే కుట్ర జరుగుతుంది. ప్రభుత్వాలు ఇచ్చేఉచిత పథకాల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలపై కూడా హైకోర్టు స్టే విధిస్తే స్టే పై కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం స్పందించకుండా స్టే పై కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ కళ్యాణ లక్ష్మిని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారు ఎంతోమంది పేదింటి ఆడబిడ్డలు తమ పిల్లల పెళ్లిళ్లు చేయడం కోసం ఎంతో ఇబ్బంది పడుతుంటే చూడలేక తీసుకొచ్చిన పథకమే కళ్యాణ లక్ష్మి. అలాంటి పథకాన్ని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు ఇచ్చిన స్టేనే సాకుగా



చూపెడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి పథకం ఎత్తివేసే ప్రయత్నం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీపై ప్రజలలో వ్యతిరేకత రావడంతో మొత్తం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది. హైకోర్టు స్టే పై నాలుగు సార్లు గడువు ఇచ్చిన కౌంటర్ దాఖలు చేయకపోవడమే దీనికి నిదర్శనం. ఇప్పటికైనా ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల భరోసా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పై దృష్టి సారించి పథకాలను అదే విధంగా కొనసాగించే విధంగా చూడాలని బిఆర్ఎస్ నాయకులు కోరడం జరిగింది. కేసీఆర్ మీద అక్కసు ఉంటే ఉండవచ్చు కానీ ఆ అక్కసు కారణంగా పేద ప్రజల జీవిత మీద మన్నుపోసే కుట్రలను చేయడం మానుకోవాలని అన్నారు. ఎంతసేపు ఈ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులు కొనసాగిస్తే కేసీఆర్ గారి పేరే ప్రజల నోట్లల్లో నానుతుందనే కుట్రతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రాక్షసానందం పొందడాన్ని మానుకోవాలి. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని ఈ ప్రభుత్వం మనసులో ఉంచుకుంటే మంచిది. పేదల సంక్షేమం కోసం ఉద్దేశించిన పథకాలను నిర్వీర్యం చేయాలనే ఆలోచన చేసిన, కుట్ర పూర్వకంగా ఆ పథకాలను రద్దుచేయాలనే ఆలోచన చేసిన ఈ ప్రభుత్వం మీద పేదల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండి జాని ఎండిచోటు మమ్మద్ వార్డ్ మెంబర్ ఎండి పాషా, మాజీ సర్పంచ్ గుగులోత్ తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనిల్ మరియు ఏనుగందుల రాజయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు డిగ్రీ కళాశాల అభివృద్ధికి పాయం వెంకటేశ్వర్లు పెద్దపీట..

- **రూ.15 లక్షలతో గ్రౌండ్ లెవలింగ్ పనులకు ఎమ్మెల్యే పాయం భూమి పూజ..**

**మణుగూరు.ఆగస్టు 17(డి డి 9వార్త)**





భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పెద్దపీట వేస్తున్నారు. కళాశాల ప్రాంగణాన్ని మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు రూ.15 లక్షలతో చేపట్టనున్న గ్రౌండ్ లెవలింగ్ పనులకు సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మెరుగైన మౌలిక వసతులు, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని పేర్కొన్నారు.

గ్రౌండ్ లెవలింగ్ పనులు పూర్తయితే కళాశాల ప్రాంగణం మరింత సౌకర్య వంతంగా మారుతుందని, విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా కళాశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా అభివృద్ధి**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కళాశాలలో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా వారికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించవచ్చని నాయకులు పేర్కొన్నారు. రూ.15 లక్షలతో చేపడుతున్న గ్రౌండ్ లెవలింగ్ పనులు పూర్తయిన తర్వాత కళాశాల ప్రాంగణం రూపురేఖలు మరింత మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మండల మరియు పట్టణ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మైనారిటీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆపిన కాంగ్రెస్‌పై తాటి ఫైర్

### “తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుంది” – తాటి వెంకటేశ్వర్లు...

**అశ్వారావుపేట: ఆగస్టు 17(డిడి 9 వార్త)**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆడబిడ్డలు ఆనందంగా జీవించాలని కలలు కని, ప్రాణాలకు తెగించి ఉద్యమించి కేసీఆర్ తెలంగాణ సాధించారని అశ్వారావుపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని ఉద్యమాలు చేయాల్సి వచ్చినా వెనుకడుగు వేయకుండా, ఎందరో అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో నేడు ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోందని తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం సాధించుకున్న తెలంగాణలో పేద కుటుంబాలపై భారం పెంచడం, ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే పథకాలకు ఆటంకాలు కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆడపిల్ల అంటే ఇంటికి భారం కాదని, ఆడబిడ్డ ఇంటికి మహాలక్ష్మి అని భావించిన నాయకుడు కేసీఆర్ అని తాటి పేర్కొన్నారు. ఆడబిడ్డను కన్న తల్లిదండ్రులు ఆమె వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే గొప్ప ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో అండగా నిలిచిందన్నారు. అటువంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యం చేయడం దుర్మార్గమని తాటి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఆడబిడ్డల పెళ్లిళ్లకు అందాల్సిన ఆర్థిక చేయూతను నిలిపి వేయడం సిగ్గుచేటని విమర్శించారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఆధార పడిన అనేక పేద కుటుంబాలు నేడు ఆందోళనకు గురవుతున్నాయని, కూతుళ్ల పెళ్లిళ్ల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.“కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పింది” అని తాటి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ఆడబిడ్డల కన్నీళ్లకు కారణం కావద్దని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తి స్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని, అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. లేకపోతే ఆడబిడ్డల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తాటి వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలును కొనసాగించాలి..





- **తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..**

**మణుగూరు.ఆగస్టు 17(డి డి 9వార్త)**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద కుటుంబాలపై భారం పడకుండా, ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే పథకాలకు ఆటంకాలు కల్పించడం సమంజసం కాదని అన్నారు.ఆడబిడ్డను కన్న తల్లితండ్రులు వారి వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే గొప్ప ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారు అని వారు గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో అండగా నిలిచిందన్నారు.అటువంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గమని వారు మండిపడ్డారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా,ఆడబిడ్డల పెళ్లిళ్లకు అందాల్సిన ఆర్థిక చేయూతను నిలిపివేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రభుత్వం తన అభిప్రాయాన్ని వెంటనే ఉప సంహరించుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. లేకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నేతలు హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అంజాద్ పాషా,తాళ్ళపల్లి యాదగిరి గౌడ్,వట్టం రాంబాబు, తురక రామకోటి, మరియు మహిళా సంఘాల నేతలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిధులు విడుదలయ్యేదాకా పోరాటంఆగదు.. బి.ఆర్.ఎస్ స్పష్టం..

### కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి..



**ఆగస్టు17 డిడి9 వార్త వెంకటాపురం.**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపు మేరకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి జాతీయ రహదారిపై నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మండల MRO కార్యాలయంలో అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఉన్న హైకోర్టు స్టేను వెంటనే వెకేట్ చేయించి, పెండింగ్‌లో ఉన్న సుమారు 1.5 లక్షల దరఖాస్తులకు సంబంధించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ప్రయోజనం అందేలా పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధుల విడుదలలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిడెం రవికుమార్, వేల్పూరి లక్ష్మీనారాయణ, మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్, గడ్డం వివేక్, పొనగంటి కృష్ణారావు, యూత్ అధ్యక్షుడు నాని, రాజేష్, శాంతమూర్తి, బేగ సాంబశివరావు, సర్పంచ్‌లు ఆదిలక్ష్మి, ఓంపతితో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పినపాక అభివృద్ధికి పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృషి..

- **రోడ్లు, వరద రక్షణ పనులకు భారీ నిధులు..**
- **మణుగూరుకు సింగరేణి డీప్ సైడ్ బ్లాక్‌తో భవిష్యత్తుకు భరోసా..**
- **అభివృద్ధి పనుల నిధుల వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.ఆగస్టు 17(డి డి 9వార్త)**

పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన ప్రయత్నాల ఫలితంగా నియోజకవర్గానికి భారీగా అభివృద్ధి నిధులు మంజూరవుతున్నాయని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. aసోమవారం నాడు మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, రహదారుల అభివృద్ధి, వరద రక్షణ, మౌలిక వసతుల కల్పన కోసం భారీగా నిధులు మంజూరు అయినట్టు వారు తెలిపారు.

**రోడ్ల అభివృద్ధికి రూ.380.90 కోట్లతో HAM పనులు.**

ప్రభుత్వం చేపట్టిన HAM (Hybrid Annuity Model) Phase-I లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి మొత్తం 266 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి పనులకు రూ.380.90 కోట్ల టెంటేటివ్ BPC తో పనులు మంజూరైనట్లు అధికారిక పత్రాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో పినపాక నియోజకవర్గానికి సంబంధించిన 21 రహదారులపై మొత్తం 79.79 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు ప్రతిపాదించబడ్డాయి. మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల్లోని అనేక గ్రామాలను కలుపుతూ ఈ రహదారుల అభివృద్ధి చేపట్టనున్నారు. ప్రధానంగా మణుగూరు మండలంలోని పలు గ్రామీణ రహదారులు, పినపాక మండలంలోని భూపతిరావుపేట, చింతలబయ్యారం, మల్లారం, పోట్లపల్లి, ఉప్పాక తదితర ప్రాంతాల రహదారులు, అశ్వాపురం మండలంలోని జగ్గారం–అమ్మగారిపల్లి రహదారి, కరకగూడెం మండలంలోని పలు ప్రధాన రహదారులు ఈ ప్రతిపాదిత జాబితాలో ఉన్నాయి.

**రూ.33.72 కోట్లతో గోదావరి వరద రక్షణ పనులు**

బూర్గంపాడు మండలంలో గోదావరి నది కుడివైపు ఒడ్డున సంజీవరెడ్డిపాలెం నుంచి నాగినేప్రోలు వరకు ఫ్లడ్ బ్యాంకుల నిర్మాణానికి రూ.33.72 కోట్ల పరిపాలనా అనుమతి లభించింది. ఈ మేరకు I&CAD (Projects-III) శాఖ G.O.Rt.No.309, తేదీ 29-06-2026 జారీ చేసింది. భూసేకరణ సమస్యలు, స్థానిక అవరోధాల కారణంగా EPC Package No.73ను పెనాల్టీ లేకుండా ప్రీ-క్లోజర్ చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. భూసేకరణ 80 శాతం పూర్తయిన అనంతరం తదుపరి పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించింది.

**మణుగూరుకు సింగరేణి డీప్ సైడ్ బ్లాక్‌తో కొత్త భరోసా..**

మణుగూరు ప్రాంత అభివృద్ధికి అత్యంత కీలకమైన PK OC-2 డీప్ సైడ్ బొగ్గు గని సింగరేణి సంస్థకు దక్కడం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసిన కృషిలో మరో ముఖ్యమైన విజయంగా నిలిచిందని నాయకులు తెలిపారు. PK OC-2 డీప్ సైడ్ గనిని సింగరేణికి కేటాయించేందుకు ఎమ్మెల్యే కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ గని సింగరేణికి దక్కడంతో సంస్థ బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉద్యోగ భద్రతకు భరోసా ఏర్పడిందన్నారు. సింగరేణి డీప్ బ్లాక్ మణుగూరుకు దక్కడం వల్ల రాబోయే 20 సంవత్సరాల పాటు మణుగూరు ప్రాంతంలో సింగరేణి కార్యకలాపాలు, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. గని కార్యకలాపాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.



**అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు తీసుకువస్తాం**

పినపాక నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి మెరుగైన రహదారి సౌకర్యం, మౌలిక వసతులు కల్పించడంతో పాటు మణుగూరు పారిశ్రామిక ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.రోడ్ల అభివృద్ధికి భారీ నిధులు, వరద రక్షణ పనులకు పరిపాలనా అనుమతులు, సింగరేణి PK OC-2 డీప్ సైడ్ బ్లాక్ సాధన వంటి కీలక నిర్ణయాలతో పినపాక నియోజకవర్గ అభివృద్ధికి బలమైన పునాది పడిందని నాయకులు పేర్కొన్నారు. మణుగూరుకు సింగరేణి డీప్ బ్లాక్ దక్కడం వల్ల రాబోయే రెండు దశాబ్దాల పాటు ఈ ప్రాంతానికి ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక కార్యకలాపాలకు భరోసా లభించనుందని వారు తెలిపారు.

## మండల అధికారులకు ఘన సన్మానం



చర్ల, ఆగస్టు 17 (డిడి 9 వార్త)

చర్ల మండల కేంద్రంలో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చర్ల మండలంలో ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు అందుకున్న కనపర్తి ఈదయ్య, చర్ల ఉత్తమ ఏఈఆర్ఓ (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) గా అవార్డు అందుకున్న చర్ల తహసీల్దార్ శ్రీనివాస్ కు తుడుందెబ్బ బృందం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య మాట్లాడుతూ చర్లలో విధులు నిర్వహిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోనే ఉత్తమ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అవార్డు అందుకున్నందుకు చాల గర్వంగా ఉందని, ఏజెన్సీలో ఇలాంటి అధికారులు ఉండటం చాల గర్వంగా ఉందని అలాగే చర్ల తహసీల్దార్ కు ఉత్తమ సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారిగా అవార్డు రావడం చాల ఆనందంగా ఉందని అన్నారు. అలాగే చర్ల ఎంపీఓ మూర్తికి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, తుడుందెబ్బ సీనియర్ నాయకులు తాటి వెంకటరావు, తుడుందెబ్బ మండల యువ నాయకులు పూనెం రవికిరణ్, పురిటి ప్రశాంత్, ఇర్ప అరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేతన సవరణపై విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా

- 14 డిమాండ్లతో 'చలో విద్యుత్ సౌధ'కు పిలుపు
- మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించిన ఉద్యోగ సంఘాల జేఏసీ




భద్రాచలం , ఆగస్టు 17 ( డిడి9 వార్త)

విద్యుత్ ఉద్యోగుల 14 డిమాండ్ల సాధన కోసం బుధవారం నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా విద్యుత్ కార్యాలయంలో సోమవారం మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలంకు చెందిన విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు పాల్గొన్నారు. జిల్లా జేఏసీ చైర్మన్ మోహన్ రావు, కన్వీనర్ , భద్రాచలం విద్యుత్తు శాఖ డీఈ కే. జీవన్ కుమార్, డీఈటీ నందయ్య, ఎస్ ఏఓ శ్రీధర్ , ఏఈ మహేష్ , బి. వెంకటరాజు, బి. రామకృష్ణ, ఉదయ్ , రత్నకుమార్ మాట్లాడుతూ పీఆర్సీ విద్యుత్ ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్ ను జీపీఎఫ్ గా మార్చాలని, సాధారణ బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని, ఆర్టిజన్లకు ఏపీఎస్ ఈబీ నిబంధనలను అమలు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రతి విద్యుత్ ఉద్యోగి 19న జరిగే మహాధర్నాకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాజేష్ , హేమంత్ , అశోక్ , శివరంజని, గణేష్ తో పాటు వివిధ యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సుమారు 80 మంది విద్యుత్ ఉద్యోగులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## ముక్ర (కె గ్రామపంచాయతీలో డిజిటల్/స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి



ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9వార్త న్యూస్ )

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన డిజిటల్ (స్మార్ట్) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముక్ర (కె) గ్రామపంచాయతీ ఆవరణలో అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. క్యూఆర్ కోడ్ మరియు ప్రత్యేకమైన హోలోగ్రామ్‌తో కూడిన ఈ డిజిటల్ కార్డుల ద్వారా పౌర సరఫరాల సేవలు మరింత పారదర్శకంగా అందుతాయని అధికారులు తెలిపారు. పాల్గొన్న ప్రతినిధులు,గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు. డిజిటల్ కార్డులు అందడంతో బియ్యం మరియు ఇతరేతర రేషన్ సరుకులు పొందడం సులువవుతుందని, పారదర్శకత పెరుగుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాన్ని కొనసాగించాల్సిందే...





- తులం బంగారం ఇవ్వాల్సిందే
- మాజీ MLA మెచ్చా నాగేశ్వరరావు...

అశ్వరావుపేట:ఆగస్టు17 (డిడి 9 వార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాలమేరకు నేడు అశ్వారావుపేట MRO కార్యాలయం ఎదుట ★అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ★ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు.డిమాండ్లతో కూడిన మెమొరాండంని తహశీల్దార్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావుమాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన వెంటేనే పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన గౌ.కెసిఆర్ 2014 అక్టోబర్ 02న కళ్యాణ లక్ష్మీ – షాది ముబారక్ పథకాన్ని ప్రారంభించారని.ప్రారంభంలో 51వేలుగా ఉన్న ఆర్థిక సహాయం తర్వాత 1,00,116కు పెంచారని.ప్రభుత్వమే ఒక కుటుంబ సభ్యుడిగా భాగస్వామిగా నిలబడిందని.సుమారు 13లక్షల మంది ఆడబిడ్డలకు కెసిఆర్ గారు మేనమామలా సహాయాన్ని అందించారని.ఆడబిడ్డలకు గొప్ప వరంగా ఈ పథకం నిలిచిందని.ఈ పథకానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు సైతం లభించిందని.2023 ఎన్నికల సమయంలో కెసిఆర్ గారు కేవలం లక్ష మాత్రమే ఇస్తున్నారు నేను గెలిచిన రోజు నుంచి లక్షతో పాటి తులం బంగారం కూడా ఇస్తానని ఆడబిడ్డలను నమ్మబలికి నేడు అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోగా..ఇప్పటికే అమలులో ఉన్న పథకాన్ని ప్రశ్నార్థకంగా మార్చేసిందని.ఆడబిడ్డలు సైతం తులం బంగారం గురించి స్థానిక కాంగ్రెస్ శాసన సభ్యులను ప్రశ్నిస్తున్న విషయం తెలుసే కావాలని ఈ పథకాన్ని ఎత్తివేయటానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కెసిఆర్ గారి ప్రభుత్వంలో 30రోజుల్లో ఆర్థిక సహాయం అందితే నీటి ఈ రేవంత్ ప్రభుత్వంలో పెళ్ళి పిల్లలు పుట్టినా ఆర్థిక సహాయం అందడం లేదని.కార్యాలయాల చుట్టూ తిరగలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గుర్తుచేశారు.హైకోర్టులో గడువు లభించినప్పటికీ కౌంటర్ ఎందుకు వెయ్యలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి,మంత్రులు లేదా ప్రభుత్వ కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన పథకం విషయంలో ఎందుకు సరిగ్గా స్పందించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.కావాలనే ఆలస్యం చేసి పథకాన్ని నిలిపివేయాలనే ఆలోచనను మానుకోవాలని.పెండింగ్ లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆలస్యం లేకుండా ఆర్థిక సహాయం విడుదల చెయ్యడంతో పాటు.హైకోర్టు కేసులో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని ఎప్పుడు,ఎలా అమలు చేస్తుందో స్పష్టమైన ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ZPTC జూపల్లి రమణారావు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి,యుఎస్ ప్రకాశ్ రావు,సంక ప్రసాద్,సర్పంచ్ నాగమణి,మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్,దుర్గయ్య,కలపాల బాబురావు,ఆరేపల్లి రాంబాబు,వెలేటి పార్వతి, శెట్టిపల్లి రఘురాం,శ్రీదేవి,కృష్ణ,చందా లక్ష్మీ నర్సయ్య,నరసింహం,కుమార స్వామి, చిన్నంశెట్టి రాంబాబు,అలా రాంబాబు, సాయిల వెంక టేశ్వ ర రావు, ఆ సిఫ్, రెహ్మాన్, చిప్ప నపల్లి శ్రీను,దుర్గయ్య,కుప్పల కృష్ణ,వెంకటేశ్వరరావు, రవి,వెంకటేష్,తల్లాడ వెంకటే శ్ వ్ర రావు, రాంబాబు, కూర పాటి నరేష్,రమేష్,ధర్మ,వెంకన్న,డాక్టర్ వెంకటే శ్ వ్ర రావు, ముక్ కయ్ య్, బ న్ను, ప్రదీప్ తదితరులు ఉన్నారు.



## అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ ఎమ్మెల్యేల సమన్వయ కృషి





- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని అభినందించిన ఎంపీ రఘురామ్ రెడ్డి ....

అశ్వారావుపేట:ఆగస్టు 17 (డిడి 9 వార్త)

అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమన్వయంతో చేస్తున్న కృషిలో భాగంగా సోమవారం ఐదు మండలాల్లో రూ.11 కోట్ల 57 లక్షల 50 వేల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు ముందుగా చంద్రుగొండ మండలం కరిసెలబోడులో ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు వంకనంబరులో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి బాల్యతండాలో పాఠశాల ప్రహరీ గోడ రావికంపాడు తిప్పనపల్లి గ్రామాలలో సీసీ రోడ్లను ప్రారంభించారు అనంతరం మహ్మద్‌నగర్‌లో అంగన్‌వాడీ భవనానికి ప్రహరీ గోడ వంటిగుడిసెలో హ్యాండ్‌పంప్ ను ప్రారంభించి సీతాయిగూడెంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు అన్నపురెడ్డిపల్లి మండలం యర్రగుంట రామకృష్ణాపురంలో సీసీ రోడ్లు మర్రిగూడెంలో డ్రైనేజీ పనులకు ములకలపల్లి మండలం ముత్యాలంపాడు పాలవాగులలో సీసీ రోడ్లకు శ్రీకారం చుట్టారు దమ్మపేట మండలం పట్వారిగూడెంలో గ్రామపంచాయతీ భవనానికి అశ్వారావుపేట మండలం గాండ్లగూడెంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయగా కేశప్పగూడెంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిచిన తర్వాత అత్యధికంగా పర్యటించిన నియోజకవర్గం అశ్వారావుపేట నని అన్నారు తన ఎంపీ నిధులతో పాటు ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గానికి అత్యధిక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మంజూరు చేయడానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు అందిస్తున్న ప్రోత్సాహం ప్రధాన కారణమని ప్రశంసించారు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తూ పరిష్కారం కోసం పట్టుదలతో పనిచేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఇలాంటి నాయకులను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అశ్వారావుపేట అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు జారె ఆదినారాయణ కి అండగా నిలవాలని కోరారు ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు రామసహాయం రఘురామ్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచులు వివిధ హోదాల్లో ఉన్న అధికారులు మొదలైన వారు పాల్గొన్నారు.



# తీజ్ పండుగ వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్ )

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని బేబీరా తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రూప్ చంద్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, గ్రామ ప్రజలకు మరియు మహిళలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను పురస్కరించుకుని గ్రామంలో మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక పూజలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, గ్రామంలో అందరూ సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
మంగళవారం
18-08-2026

# ఆదివాసి హక్కులను నిర్లక్ష్యం చేయవద్దు చట్టాలను అమలు చేయండి





- **ఏజెన్సీ ప్రాంతానికి న్యాయం చేయండి**
- **ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడితో దద్దరిల్లిన ఏజెన్సీ**
- **2 వేల మందితో భారీ ర్యాలీ.. హక్కుల కోసం రోడ్డెక్కిన ఆదివాసీలు**
- **జీవో–3 పునరుద్ధరించాలి.1/70 అమలు చేయాలి పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి తుడుం దెబ్బ డిమాండ్**

**తాడ్వాయి డీడీ9 వార్త ఏటూరునాగారం:**

ఆదివాసీల హక్కుల కోసం ఏజెన్సీ గడ్డ మరోసారి గర్జించింది. భూమి, అడవి, ఉపాధి, విద్య, ఉద్యోగాలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 2 వేల మంది ఆదివాసీలు, యువత, మహిళలు, వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు భారీగా తరలి వచ్చారు. వై జంక్షన్ నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ ఆదివాసీ జెండాలు, ప్లకార్డులు, నినాదాలతో ఏటూరునాగారం వీధులను హోరెత్తించింది. "జై ఆదివాసీ", "జల్–జంగల్–జమీన్", "జీవో–3 పునరుద్ధరించాలి", "1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి" అంటూ చేసిన నినాదాలతో ఏజెన్సీ ప్రాంతం మార్మోగింది. ర్యాలీ అనంతరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట సుమారు గంటపాటు భారీ ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి తమ డిమాండ్లను స్పష్టంగా వినిపించారు. హక్కులు అడగడం కాదు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని డిమాండ్లర్నాలో తుడుం దెబ్బ జాతీయ, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలు ఎవరి దయాదాక్షిణ్యాల కోసం ఎదురుచూడటం లేదని, రాజ్యాంగం మరియు చట్టాలు కల్పించిన హక్కులను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాల్సిన 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అక్రమంగా అన్యాక్రాంతమైన ఆదివాసీ భూములను గుర్తించి తిరిగి ఆదివాసీలకు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 3ను వెంటనే పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఆదివాసీ యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఐటీడీఏ పరిధిలోని ఉద్యోగ అవకాశాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### 8 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

తరతరాలుగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. సుమారు 8 లక్షల ఎకరాల పోడు సాగుభూములకు అర్హులైన ఆదివాసీలకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఆదివాసీల భూములను అక్రమంగా ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భూమి హక్కుల విషయంలో ఆదివాసీలకు పూర్తి రక్షణ కల్పించాలని అన్నారు. "భూమి మా జీవనాధారం.. అడవి మా ఊపిరి హక్కులు మా భవిష్యత్తు" అని నినదించారు.

### ఉద్యోగాల్లో స్థానిక ఆదివాసీ యువతకు న్యాయం చేయాలి

ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగ అవకాశాలను స్థానిక ఆదివాసీ యువతకు ప్రాధాన్యతనిస్తూ భర్తీ చేయాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు జీవో నంబర్–109 ప్రకారం 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఐటీడీఏలను కేవలం కార్యాలయాలుగా కాకుండా ఆదివాసీ అభివృద్ధికి ప్రధాన కేంద్రాలుగా మార్చాలని, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులు, స్వయం ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న వలస ఆదివాసీలకు నిబంధనల ప్రకారం ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని, ఆదివాసీ హక్కులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని కోరారు. లంబాడీల అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్‌పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీల రిజర్వేషన్లు, రాజ్యాంగ హక్కులు, ఏజెన్సీ ప్రాంతాల ప్రత్యేక రక్షణ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు.

### ఇది ముగింపు కాదు పోరాటానికి నాంది

తుడుం దెబ్బ నాయకులు స్పష్టం చేస్తూ, ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి ఒక్కరోజు కార్యక్రమంతో ముగిసే పోరాటం కాదని అన్నారు. ఆదివాసీల భూమి, అడవి, హక్కులు, ఉద్యోగాలు, ఉపాధి, విద్య, భవిష్యత్తు కోసం ఈ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు. చట్టాలు కాగితాలకే పరిమితం కాకుండా ఏజెన్సీ గడ్డపై అమలయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం నాయకులు తమ ప్రధాన డిమాండ్లతో కూడిన మేమోరాండాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి సమర్పించారు. ఆదివాసీల సమస్యలపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు."ఈ పోరాటం ఒక్క నాయకుడి కోసం కాదు ఒక్క సంఘం కోసం కాదు ప్రతి ఆదివాసీ కుటుంబం భవిష్యత్తు కోసం. హక్కులు సాధించే వరకు అడుగు వెనక్కి వేయం పోరాటం ఆపం అని తుడుం దెబ్బ నాయకులు స్పష్టం చేశారు. జాతీయ, రాష్ట్ర నాయకుల భారీ సమీకరణ ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్, జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు యాసం రాజు, రాష్ట్ర అధ్యక్షులు గొడెం గణేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కొమురం లక్ష్మీకాంత, తెలంగాణ రాష్ట్ర భూమిపుత్ర సంఘం పూనెం రామచందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఏజెన్సీ గడ్డ నుంచి ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం

ఆదివాసీ హక్కులను నిర్లక్ష్యం చేయవద్దు.చట్టాలను అమలు చేయండి భూమికి హక్కు ఇవ్వండి యువతకు ఉద్యోగం ఇవ్వండి ఏజెన్సీ ప్రాంతానికి న్యాయం చేయండి అంటూ ఏటూరు నాగారం ఐటీడీఏ ముట్టడి ద్వారా ఆదివాసీలు ప్రభుత్వానికి బలమైన సందేశాన్ని ఇచ్చారు."జల్–జంగల్–జమీన్ కోసం పోరాటం కొనసాగుతుంది.. ఆదివాసీ హక్కులు సాధించే వరకు ఉద్యమం ఆగదు అని తుడుం దెబ్బ నాయకులు తేల్చిచెప్పారు.

# అంగవైకల్యంతో ఉన్న విద్యార్థికి ట్రై సైకిల్ అందజేత

**ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రవీందర్ యాదవ్ (ఆర్.ఎం.ఓ)**

**కొడంగల్ మున్సిపల్, ఆగస్టు,17**



కొడంగల్ : కిసాన్ బంద్ సతీష్ స్నేహ వారి సహకారంతో, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కొడంగల్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న అంగవైకల్యం కలిగిన శ్రీహర్షకు ట్రై సైకిల్ తో పాటు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.కొండారెడ్డిపల్లి నుంచి పాఠశాలకు ప్రతిరోజూ రాకపోకలు సాగించేందుకు శ్రీహర్ష ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన విద్యావంతుల వేదిక ప్రతినిధులు, దాతల సహకారంతో ఈ ట్రై సైకిల్‌ను అందజేశారు. విద్యార్థి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా, అతని రాకపోకలు సులభతరం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక నాయకులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న విద్యార్థులకు చేయూతనందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీహర్ష విద్యాభ్యాసంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్, కొడంగల్ మండల విద్యాధికారి రామిరెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ప్రోగ్రాం కన్వీనర్ గౌరారం గోపాల్, కార్యదర్శి పల్నాటి అనిల్ కుమార్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, రాములు, బసప్ప, ఎస్.నరసింహులు, అమ్మ నాన్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గీతానికి అవమానం...

- **కాంగ్రెస్ అగ్రనేతల తీరుపై బీజేపీ ఆగ్రహం**
- **దేశభక్తి లేని కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు... గంట రవికుమార్**
- **వరంగల్ చౌరస్తాలో బీజేవైఎం భారీ నిరసన**

**వరంగల్, ఆగస్టు 17 :** జాతీయ గేయం 'వందేమాతరం' ఆలాపన సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వైఖరిని నిరసిస్తూ బీజేపీ, బీజేవైఎం నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయులకు స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గేయం పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వందేమాతరం ఆలాపన పూర్తికాకముందే దానిని నిలిపివేయాలంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సైగలు చేయడం దేశభక్తిని, జాతీయ భావాలను అవమానించడమేనని గంట రవికుమార్ ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన జాతీయ గేయం పట్ల ఇలాంటి వైఖరిని దేశ ప్రజలు సహించరని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు ఈ వ్యవహారంపై దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ గౌరవాన్ని, జాతీయ భావాలను కించపరిచేలా ఎవరైనా వ్యవహరిస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు, బీజేపీ కార్యకర్తలు "ఈ దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే" అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదని, దేశ



గౌరవాన్ని కాపాడే విషయంలో ప్రజలే తగిన సమాధానం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రవణ్, నాయకులు ఆడెపు రవిరాం, సమ్మెట శ్రీనాథ్, అంకిత్ గౌడ్, మున్నా, అభితో పాటు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, ఎరుకల రఘునారెడ్డి, పొట్టి శ్రీనివాస్ గుప్తా, నోముల రతన్, వెంకట్ రావు తదితరులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలకు శ్రీకారం

**నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణపేట, ఆగస్టు,17 :** నారాయణపేట జిల్లాలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించి, వాటిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పింఛన్లకు వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూటర్ ఆపరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ కార్యకలాపాలను పారదర్శకంగా కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి , ఎం ఈ వో బాలాజీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు ప్రజావాణి బృందం ఘన సన్మానం




**ఆలేరు, ఆగష్టు 17 :** ఇటీవల జిల్లా స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్న ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులు, ఏఈఓ శివకుమార్‌లను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజావాణి బృందం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపింది.

ప్రభుత్వ సేవల్లో ఉత్తమ పనితీరు కనబరిచి జిల్లా స్థాయిలో అవార్డులు అందుకోవడం పట్ల ప్రజావాణి బృందం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ తమ విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రజలకు నిబద్ధతతో సేవలందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో అవార్డులు రావడం మరింత బాధ్యతను పెంచుతుందని, భవిష్యత్‌లోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ ఎం సత్య ఆంజనేయ ప్రసాద్‌తో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజావాణి మండల బృందం సభ్యులు పాల్గొని అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా జూకంటి అనిల్ కుమార్




**ఆలేరు ఆగస్టు 17 :** తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్‌కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ జూకంటి అనిల్‌కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జూకంటి అనిల్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర స్థాయిలో జేఏసీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, స్థానిక సంస్థల బలోపేతానికి సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన జేఏసీ నాయకులకు అనిల్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సర్పంచులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. సమావేశంలో తెలంగాణ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సుర్వి యాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగయ్య, రామ్‌మోహన్‌రావు, వీవీ రావు, శర్బణపురం సర్పంచ్ మొగులగాని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన జూకంటి అనిల్‌కుమార్‌కు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
మంగళవారం
18-08-2026

# 15 ఏళ్లుగా హిట్ లేదు..

# క్రేజ్ మాత్రం తగ్గలేదు!

## 2 దశాబ్దాలుగా బాలీవుడ్‌లో చిత్రాంగదా సింగ్



ప్రపంచంలో అవకాశాలు రావడం ఒక ఎత్తయితే.. వాటిని అందిపుచ్చుకుని ఏళ్ల తరబడి ప్రేక్షకుల గుర్తింపులో ఉండటం మరో ఎత్తు. వరుస పరాజయాలు ఎదురైతే స్టార్ హీరోయిన్లకే అవకాశాలు తగ్గిపోయే చిత్రపరిశ్రమలో.. దాదాపు రెండు దశాబ్దాలుగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును నిలబెట్టుకున్న నటి చిత్రాంగదా సింగ్. చాలాకాలంగా భారీ వాణిజ్య విజయం లేకున్నా ఆమెపై ప్రేక్షకుల్లో క్రేజ్ మాత్రం తగ్గలేదు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జన్మించిన చిత్రాంగదా మోడలింగ్ నుంచి వెండితెరపైకి అడుగుపెట్టారు. 2005లో విడుదలైన లిలి'హజారోన్ ఖ్వాహిషేన్ ఐసీ'లిలితో కథానాయికగా పరిచయమై తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత పలు హిందీ చిత్రాల్లో నటించి గ్లామర్‌తో పాటు నటనలోనూ తనదైన ముద్ర వేశారు. కథానాయికగానే కాకుండా నిర్మాతగానూ ఆమె తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. 2018లో విడుదలైన క్రీడా నేపథ్య చిత్రం లిలి'సూర్మా'లిలికు నిర్మాతగా వ్యవహరించారు. అయితే కెరీర్‌లో సుదీర్ఘ విరామం తీసుకోవడం తనకు నష్టం చేసిందని చిత్రాంగదా స్వయంగా అంగీకరించారు. దాదాపు తొమ్మిదేళ్ల విరామం కారణంగా అనేక మంచి అవకాశాలు చేజారిపోయాయని తెలిపారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్న చిత్రాంగదా.. కెరీర్‌లో కొన్ని నిర్ణయాలు తప్పుగా తీసుకున్నానని చెప్పారు. 'గ్యాంగ్‌స్టర్', 'తను వెడ్స్ మను' వంటి చిత్రాల్లో నటించే అవకాశాలు తనకు వచ్చినా చేయలేకపోయానని వెల్లడించారు. అలాగే లిలి'మంగళ్ పాండే'లిలిలో అమీషా పటేల్ పోషించిన పాత్రకు కూడా తొలుత తనను సంప్రదించినట్లు తెలిపారు. పెద్ద విజయాలు పలకరించకపోయినా చిత్రాంగదా నటనకు మాత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కుతూనే ఉన్నాయి. సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాల ప్రయాణం పూర్తి చేసుకున్నా ఆమె గ్లామర్, ప్రత్యేకమైన స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. హిట్ వచ్చిందా.. లేదా అన్నది పక్కనపెడితే, ఇన్నేళ్ల తర్వాత కూడా తనకంటూ క్రేజ్ నిలబెట్టుకోవడమే చిత్రాంగదా ప్రత్యేకతగా మారింది.





# 'డీసీ' ఆద్యంతం అద్భుతంగా ఉంది

## నటుడు మహేశ్ బాబు రివ్యూ

లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డీసీ' ఇటీవల విడుదలైన ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు 'డీసీ' చిత్రానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా తన రివ్యూ ఇచ్చారు. చాలా వినూత్నమైన, అద్భుతమైన చిత్రం. చాలా బాగుంది. ప్రతి అంశం నచ్చింది. ఈ సినిమా కోసం వర్క్ చేసిన వారందరికీ అభినందనలని పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌ను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ రీషేర్ చేస్తూ మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'మీ పోస్ట్ నిజంగా చాలా సంతోషాన్నిచ్చింది. మీరు డీసీని చూడటం, దీన్ని అభినందించడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. మీ ప్రేమకు, కామెంట్స్‌కు ధన్యవాదాలు' అని రిప్లై ఇచ్చారు. దర్శకుడిగా తనదైన ముద్రవేసిన లోకేశ్ కనగరాజ్‌లో నటుడు కూడా ఉన్నారు. పలు చిత్రాల్లో ఆయన తళుక్కున మెరిశారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమే 'డీసీ'. ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. 'డీసీ' చూశాను. సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలి. చిత్రబృందానికి అభినందనలు. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ చాలా గొప్పగా తీశారు. అనిరుధ్ నిజంగా అద్భుతం చేశారు. లోకేశ్ కనగరాజ్ హీరో పాత్రలో ఒదిగిపోయారని అల్లు అర్జున్ ప్రశంసించారు.

# హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు

## కేసు నమోదు చేసిన బీజేపీ నేతలు

**హైదరాబాద్, ఆగస్ట్ 17:** ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్‌కు షాక్ ‌ంది. ఈ మేరకు బోరబండ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఆమెపై ‌ నమోదు చేశారు. హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ ‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు కోట్లాదిమంది ‌దువుల మనోభావాలను దెబ్బతీశాయంటూ ఫిర్యాదులో తెలిపారు. సోషల్ ‌డియాలో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనసూయకు బీజేపీ ‌లు వార్నింగ్ ఇచ్చారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన అనసూయపై



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'జై శ్రీరామ్' ముసుగులో కొందరు దాడులకు దిగుతున్నారంటూ అనసూయ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ పోలీస్ కేసుపై తగ్గేదేలేదని అనసూయ అంటున్నారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలతో దొంగలంతా బయటకు వస్తున్నారని.. ఈ విమర్శకులకు అనసూయ కౌంటర్ ఇచ్చారు.

# తల్లి చీరలో త్రిష తళుకులు!

అమ్మ చీర అంటే కేవలం వస్త్రం కాదు.. అందులో ఎన్నో జ్ఞాపకాలు, అనుబంధాలు దాగుంటాయి. అలాంటి అమ్మ చీరను కట్టుకుని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తళుక్కుమన్నారు ప్రముఖ నటి త్రిష. బంగారు వర్ణం చీరలో సంప్రదాయబద్ధంగా కనిపించిన ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చెన్నై మెరీనా బీచ్‌లో తమిళనాడు ప్రభుత్వం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రిషకు మంత్రుల గ్యాలరీలో ప్రత్యేక సీటు కేటాయించారు. ముఖ్యమంత్రి విజయ్ తల్లిదండ్రుల పక్కనే కూర్చున్న ఆమె వేడుకలను వీక్షించారు. కార్యక్రమానికి వచ్చిన పలువురిని ఆప్యాయంగా పలకరించారు. అయితే వేడుకల్లో త్రిష ధరించిన చీర అందరి దృష్టినీ ఆకర్షించింది. దాని వెనుక ఉన్న ప్రత్యేకతను త్రిష స్వయంగా వెల్లడించారు. తాను ధరించింది తన తల్లి చీరేనని చెబుతూ, ఆ చీరలో దిగిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో అభిమానులతో పంచుకున్నారు. తల్లి చీరను ధరించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని ఇచ్చిందని పేర్కొన్నారు. బంగారు వర్ణం చీరలో సంప్రదాయ లుక్‌తో మెరిసిన త్రిష ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. 'అమ్మ చీరలో అమ్మాయి అందం మరింత ప్రత్యేకం' అంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తల్లి జ్ఞాపకాన్ని తన వస్త్రధారణలోనూ ప్రతిబింబించిన తీరు ఆకట్టుకుంటోందని వ్యాఖ్యానిస్తున్నారు. సినిమాల విషయానికొస్తే త్రిష ఇటీవల సూర్య కథానాయకుడిగా నటించిన 'కరుప్పు' చిత్రంలో కనిపించారు. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదలైంది. ప్రస్తుతం చిరంజీవి కథానాయకుడిగా వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న లిలి'విశ్వంభర'లిలిలో త్రిష కథానాయికగా నటిస్తున్నారు. మోహన్‌లాల్ కథానాయకుడిగా జీతూ జోసెఫ్ తెరకెక్కిస్తున్న మలయాళ చిత్రం లిలి'రామ్'లిలిలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు.



The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518